# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499


తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 సంచిక : 90 ఎడిటర్: యం.డి. ఎజాసోద్దీన్ 5-12-2024 పేజీలు : 4


## ఆరు నెలల్లోనే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత చూడలేదు: జగన్



**- సూపర్ సిక్స్ లేదు.. సెవెన్ లేదని జగన్ ఎద్దేవా**
**-రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయాయని విమర్శ**
**-ప్రజల తరపున గళం విప్పాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్య**

కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ విమర్శలు గుప్పించారు. ప్రభుత్వంపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల వ్యవధిలోనే ఇంత వ్యతిరేకత రావడం ఎప్పుడూ చూడలేదని చెప్పారు. సూపర్ సిక్స్ లేదు, సెవెన్ లేదని... కూటమి నేతలను ప్రజలు ఎక్కడికక్కడ ప్రశ్నించే పరిస్థితులు వచ్చాయని అన్నారు. తాడేపల్లిలో పార్టీ ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, జిల్లాల అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయాయని జగన్ అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ లో ఉందని... జనవరి వస్తే రూ. 2,800 కోట్లు పెండింగ్ అవుతుందని చెప్పారు. వసతి దీవెనకు రూ. 1,100 కోట్లు పెండింగ్ లో ఉందని అన్నారు. తొమ్మిది నెలలుగా ఆరోగ్యశ్రీ బకాయిలు ఉన్నాయని చెప్పారు.



## సంచలన నిర్ణయాలు.

అమరావతి: ఏపీ కేబినెట్ పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. ఇవాళ(మంగళవారం) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 10 అంశాలపై కీలకంగా చర్చించారు. పలు పాలసీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 3గంటల పాటు ఈ సమావేశం సాగింది. జలజీవన్ మిషన్ సక్రమ వినియోగంలో జాప్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జల్ జీవన్ మిషన్ డీపీఆర్‌ల స్థాయి దాటి ఎందుకు ముందుకెళ్లట్లేదని అధికారులను సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ప్రతీ ఒక్కరికీ తాగునీరు అందించే ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవట్లేదని ఢిల్లీలోనూ చెబుతున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. **వివరాలు 2లో**

## అదానీ ముడుపులపై ఏసీబీకి ఫిర్యాదు చేస్తాం. షర్మిల

**అదానీతో ఒప్పందాన్ని సీఎం రద్దు చేయాలి**
**-వైఫల్యాన్ని ప్రశ్నిస్తే .. పర్సనల్ ఎలా అవుతుంది**
**-బొత్స నన్ను గుర్తించాల్సిన అవసరం లేదు**
**-విజయవాడలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల**



విజయవాడ) : అదానీ ముడుపుల వ్యవహారంలో మాజీ సీఎం జగన్ పై రేపు ఏసీబీకి ఫిర్యాదు చేస్తామని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక ప్రకటన చేశారు. విజయవాడ ఆంధ్రరత్న భవన్ లో బుధవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ అదానీతో చేసిన ఒప్పందాన్ని చంద్రబాబు ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## మహారాష్ట్ర గద్దెపై ఫడ్నవీస్

**- నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం**
**- డిప్యూటీ సీఎంలుగా శిండే, అజిత్ పవార్**
**- ప్రధాని మోడీ సహా హాజరు కానున్న పలువురు నేతలు**






## సంభాల్‌కు నోఎంట్రీ

**- రాహుల్, ప్రియాంకలను అడ్డుకున్న యూపీ పోలీసులు**
**- ఘాజీపూర్ సరిహద్దు వద్ద కాన్వాయ్‌కి బ్రేక్**
**- ప్రతిపక్ష నాయకుడిగా పర్యటించటం నా హక్కు, విధి**
**- పోలీసుల చర్యను ఖండించిన రాహుల్**

## దిగజారిన ధాన్యం ధరలు

**-చెరువుకొమ్ముపాలెంలో ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న ప్రైవేటు వ్యాపారులు**
**-ఏర్పాటు కాని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు**
**-తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న వ్యాపారులు**
**-తీవ్రంగా నష్టపోతున్న అన్నదాతలు**



దర్శి, డిసెంబరు 4 : ధాన్యం రైతులను ప్రైవేట్ వ్యాపారులు దగా చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటను తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ దోచుకుంటున్నారు. అధికారులు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు గురించి పట్టించుకోవడం లేదని రైతులు అంటున్నారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవటంతో నిల్వ ఉంచితే మరింత నష్టపోవాల్సి వస్తుందన్న భయంతో వ్యాపారులు అడిగిన మేరకు తక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు చెప్తున్నారు.

# అదానీ ముడుపులపై ఏసీబీకి ఫిర్యాదు చేస్తాం.. షర్మిల

**అదానీతో ఒప్పందాన్ని సీఎం రద్దు చేయాలి**
**-వైఫల్యాన్ని ప్రశ్నిస్తే .. పర్సనల్ ఎలా అవుతుంది**
**-బొత్స నన్ను గుర్తించాల్సిన అవసరం లేదు**
**-విజయవాడలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల**

విజయవాడ) : అదానీ ముడుపుల వ్యవహారంలో మాజీ సీఎం జగన్ పై రేపు ఏసీబీకి ఫిర్యాదు చేస్తామని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక ప్రకటన చేశారు. విజయవాడ ఆంధ్రరత్న భవన్ లో బుధవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ%ొ% అదానీతో చేసిన ఒప్పందాన్ని చంద్రబాబు ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అసలు డీల్ రద్దు చేయడానికి చంద్రబాబు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలు అయిందని%ొ% మరి మీ సూపర్ సిక్స్ ఎక్కడ? అని షర్మిల నిలదీశారు. సూపర్ సిక్స్ పథకాలను కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్ ప్రకటన చేసే నాటికి గత సీఎం జగన్ 8 లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టారని%ొ%ఈ విషయం చంద్రబాబు కి తెలుసన్నారు. "రైతుకి 20 వేల ఆర్థిక సహాయం అన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు అన్నారు.. ఎప్పుడు ఇస్తారో తెలియదు. 20 లక్షల ఉద్యోగాల విషయంలో ఎప్పుడు కల్పిస్తారు.. టైమ్ బాండ్ అంటూ ఏమీ లేదు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అన్ని 15 వేలు ఇస్తా అన్నారు.. ఈ ఏడాది గడిచి పోయింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు" అని కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

**వీళ్లిద్దరికీ తేడా ఏంటీ ?**

అదానీ వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 1750 కోట్లు ముడుపులు తీసుకున్నారని షర్మిల చెప్పారు."ఈ అంశంపై అమెరికా కోర్టుల్లో కేసు నమోదు అయింది. ఇంత జరిగినా కూటమి ప్రభుత్వం ఎటువంటి చర్యలు లేవు. చంద్రబాబు.. అదానీ పేరు కూడా ఎత్తడం లేదు. జగన్ కి చంద్రబాబు కి ఏమిటి తేడా ? జగన్.. రాష్ట్రాన్ని సొంత ప్రయోజనాల కోసం తాకట్టుపెట్టాడు. నా పేరు లేదు అని జగన్ అతి తెలివిగా మాట్లాడాడు. అప్పుడు చీఫ్ మినిస్టర్ అంటే జగన్ కాదా ? మీది అతి తెలివినా? వెర్రితనమా ? రాష్ట్రానికి 25 ఏళ్లు అదానీ పవర్ ఒక భారం పక్క రాష్ట్రాల్లో 1.99 పైసలు అమ్ముతుంటే%ొ%ఇక్కడ 2.49 పైసలు ఎక్కువ పెట్టీ ఎందుకు కొన్నారు?" అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు. జగన్ గారు ఎందుకు 25 ఏళ్లకు అదానీ తో ఒప్పందం చేశారు..? టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదానీ డీల్ పెద్ద కుంభకోణం అని ఆందోళన చేసింది. కోర్టు లో కూడా కేసులు వేసింది. పెద్ద ఎత్తున ముడుపులు అందాయని పయ్యావుల కేశవ్ ఆరోపణలు చేశారు. మరి మీరు అధికారంలో ఉన్నారు. ఈ విషయం పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ? అన్ని ఆధారాలు దగ్గర పెట్టుకొని ఎందుకు మౌనంగా ఉన్నారు ? మీరు జగన్ చేసిన డీల్స్ రద్దు చేయలేదు అంటే%ొ% అవి సక్రమం అని ఒప్పుకుంటారా ? లేక అదానీ కి చంద్రబాబు బయపడుతున్నారా?" అని షర్మిల నిలదీశారు.

**బొత్సకు కౌంటర్**

వైసీపీ నేతల వ్యాఖ్యలకు షర్మిల కౌంటర్ ఇచ్చారు. బొత్స నన్ను గుర్తించాల్సిన అవసరం లేదు, పచ్చ కామెర్లు కమ్మినోడికి లోకం అంతా పచ్చగా ఉంటుంది, బొత్స తీరు కూడా ఇలానే ఉంది, నాతో వాళ్లకు పర్సనల్ ఇష్యూ లు ఉన్నాయని అనేది వాళ్ళ భావన, అందుకే నేను మాట్లాడేది కూడా పర్సనల్ అనుకుంటున్నారు, "నేను పర్సనల్ మాట్లాడితే జగన్ ఇంట్లో నుంచి అడుగు బయటపెట్టడు. మీరు మొత్తం రాష్ట్రాన్ని దోచేశారు. రుషికొండను లేకుండా చేశారు. మీ నిర్లక్ష్యాన్ని, అవినీతిని మాత్రమే నేను ప్రశ్నించాను. 1750 కోట్ల ముడుపులు గురించి అడిగితే పర్సనల్ అవుతుందా ? వివేకా హత్య మీద మాట్లాడితే పర్సనల్ ఎలా అవుతుంది. గంగవరం పోర్టు అమ్మేశారు అంటే పర్సనల్ అవుతుందా ? సోషల్ మీడియా లో సైతాన్ సైన్యం గురించి మాట్లాడితే పర్సనల్ అవుతుందా?"దీనికి వైసీపీ నేతల సమాధానం చెప్పాలి. సెకీ ఒప్పందాల పై ఏసీబీకి ఫిర్యాదు చేస్తామని, ప్రభుత్వం, నేతల వైఫల్యాలను ఎత్తి చూపడం తన విధి అని, ఇది కూడా పర్సనల్ అని అంటే ఎలా ? అని షర్మిల వ్యాఖ్యానించారు.

# దిగజారిన ధాన్యం ధరలు

**-చెరువుకొమ్ముపాలెంలో ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న ప్రైవేటు వ్యాపారులు**
**-ఏర్పాటు కాని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు**
**-తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న వ్యాపారులు**
**-తీవ్రంగా నష్టపోతున్న అన్నదాతలు**

దర్శి, డిసెంబరు 4 : ధాన్యం రైతులను ప్రైవేట్ వ్యాపారులు దగా చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటను తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ దోచుకుంటున్నారు. అధికారులు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు గురించి పట్టించుకోవడం లేదని రైతులు అంటున్నారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవటంతో నిల్వ ఉంచితే మరింత నష్టపోవాల్సి వస్తుందన్న భయంతో వ్యాపారులు అడిగిన మేరకు తక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు చెప్తున్నారు.

**అమలుకాని మద్దతు ధర**

ప్రస్తుతం ప్రైవేట్ వ్యాపారులు 75 కేజీల బస్తాను రూ.1,400కు కొనుగోలు చేస్తున్నారు. కొంతమంది తరుగు కింద మరో మూడు కేజీలు అదనంగా తీసుకుంటున్నారు. ప్రభుత్వం గ్రేడ్-1 రకానికి 75 కేజీల బస్తాకు రూ.1,740, సాధారణ రకానికి రూ.1,725 మద్దతు ధర నిర్ణయించింది. కేంద్రాలు ఆరంభమైతే ఆ మేరకు రైతులకు గిట్టుబాటు ధర లభించేది. ఇప్పటి వరకు ఎక్కడా కేంద్రాలు ఆరంభం కాకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులపై ఆధారపడాల్సి వస్తోంది. తుఫాన్ ప్రభావంతో నాలుగు రోజులుగా తరచూ చిరుజల్లులు పడుతుండటంతో రైతుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. భారీ వర్షం కురిస్తే కళ్లాల్లో ఉన్న ధాన్యం తడిసిపోతుందని ఆందోళన చెందుతున్నారు. సన్న, చిన్నకారు రైతులు ధాన్యాన్ని ఇళ్లల్లో నిల్వ చేసుకునే అవకాశం లేక కళ్లాలు చేసిన వెంటనే తక్కువ దరకు విక్రయిస్తున్నారు. దీంతో బస్తాకు రూ.300పైగా రాబడిని కోల్పోతున్నారు. అధికారులు మార్కెటింగ్‌లో జరుగుతున్న దోపిడీని గుర్తించి వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆరు నెలల్లోనే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత రావడం ఎప్పుడూ చూడలేదు: జగన్

**- సూపర్ సిక్స్ లేదు.. సెవెన్ లేదని జగన్ ఎద్దేవా**
**-రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయాయని విమర్శ**
**-ప్రజల తరఫున గళం విప్పాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్య**

కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ విమర్శలు గుప్పించారు. ప్రభుత్వంపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల వ్యవధిలోనే ఇంత వ్యతిరేకత రావడం ఎప్పుడూ చూడలేదని చెప్పారు. సూపర్ సిక్స్ లేదు, సెవెన్ లేదని... కూటమి నేతలను ప్రజలు ఎక్కడికక్కడ ప్రశ్నించే పరిస్థితులు వచ్చాయని అన్నారు. తాడేపల్లిలో పార్టీ ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, జిల్లాల అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయాయని జగన్ అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ లో ఉందని... జనవరి వస్తే రూ. 2,800 కోట్లు పెండింగ్ అవుతుందని చెప్పారు. వసతి దీవెనకు రూ. 1,100 కోట్లు పెండింగ్ లో ఉందని అన్నారు. తొమ్మిది నెలలుగా ఆరోగ్యశ్రీ బకాయిలు ఉన్నాయని చెప్పారు. నాలుగు నెలలుగా 104, 108 ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. కరెంటు ఛార్జీలను బాదే పనులు మొదలయ్యాయని విమర్శించారు. వర్షాల దెబ్బకు రైతులు కుదేలవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉన్న రేటు కంటే డబుల్ రేట్ కి ఇసుక అమ్ముతున్నారని అన్నారు. మద్యం షాపులను చంద్రబాబు, ఆయన మనుషులు చేతిలోకి తీసుకున్నారని ఆరోపించారు. ఒక్కో బెల్టు షాపుకు రూ. 2 నుంచి 3 లక్షలకు వేలం పాట పెడుతున్నారని చెప్పారు. ప్రజల తరఫున గళం విప్పాల్సిన సమయం వచ్చిందని... జిల్లాల అధ్యక్షులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు.

# సంభాల్‌కు నో ఎంట్రీ

**- రాహల్, ప్రియాంకలను అడ్డుకున్న యూపీ పోలీసులు**
**- ఘాజీపూర్ సరిహద్దు వద్ద కాన్వారుకి బ్రేక్**
**- ప్రతిపక్ష నాయకుడిగా పర్యటించటం నా హక్కు, విధి**
**- పోలీసుల చర్యను ఖండించిన రాహుల్**

లక్నో: హింసతో అట్టుడికిన యూపీలోని సంభాల్‌లో పర్యటించటానికి సిద్ధమైన కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలను పోలీసులు అడ్డుకున్నారు. యూపీలోని తమ పార్టీ ఎంపీల బృందంతో కలిసి వీరిద్దరూ అక్కడ పర్యటించాలనుకున్నారు. అయితే, యూపీ పోలీసులు మాత్రం వీరిని సంభాల్‌కు వెళ్లటానికి అనుమతించలేదు. సంభాల్‌లో విధించిన నిషేదాజ్ఞలను చూపుతూ.. పోలీసు అధికారులు రాహుల్, ప్రియాంకల కాన్వారుని ఘాజీపూర్ సరిహద్దు వద్ద నిలిపివేశారు. అక్కడ బారికేడ్లను ఏర్పాటు చేశారు. దీంతో ఆ రహదారిపై తీవ్రంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సంభాల్‌కు తానొక్కడినైనా వెళ్తానని రాహుల్ సీనియర్ పోలీసు అధికారులతో మాట్లాడారు. అయినప్పటికీ, పోలీసులు అందుకు ఒప్పుకోలేదు. పోలీసుల తీరును రాహుల్ ఖండించారు. ఇది తన రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనగా అభివర్ణించారు. వాస్తవాలను తొక్కి పెట్టేందుకు బీజేపీ పోలీసులను ఉపయోగిస్తున్నదని ఆయన ఆరోపించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా సంభాల్‌కు వెళ్లి పర్యటించటం తన హక్కు, విధి అనీ, అయితే తనను అడ్డుకున్నారని రాహుల్ 'ఎక్స్' వేదికగా వివరించారు. అయితే, పోలీసులు ఎంతకూ అనుమతించకపోవటంతో దాదాపు రెండు గంటల తర్వాత రాహుల్, ప్రియాంకలు ఢిల్లీకి తిరుగు పయనమయ్యారు. సంభాల్‌లోని మసీదు సర్వే అంశం అక్కడ తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసి నలుగురి మరణాలకు కారణమైన విషయం విదితమే.

# మహారాష్ట్ర గద్దెపై ఫడ్నవీస్


**నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం**
**- డిప్యూటీ సీఎంలుగా శిండే, అజిత్ పవార్**
**- ప్రధాని మోడీ సహా హాజరు కానున్న పలువురు నేతలు**

ముంబయి : మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై గత కొద్ది రోజులుగా నెలకొన్న అనిశ్చితికి ఎట్టకేలకు తెర పడింది. తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ పేరును ఖరారు చేశారు. బుధవారం జరిగిన బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా ఫడ్నవీస్ పేరును ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. గురువారం ఆయన నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని సంబంధిత వర్గాలు తెలిపాయి. డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ శిండే, అజిత్ పవార్‌లు బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రధాని మోడీ, పలువురు ముఖ్యమంత్రులు, బీజేపీ నేతలు ఆజాద్ మైదాన్‌లో జరిగే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరు కానున్నారు. గురువారం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎవరెవరు మంత్రులుగా ప్రమాణం చేస్తారో ఇంకా వివరాలు తెలియరాలేదు.ప్రభుత్వ ఏర్పాటుకు సుముఖతను వ్యక్తం చేస్తూ మహాయుతి కూటమి నేతలు కొంతమంది ఎమ్మెల్యేలతో కలిసి గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్‌ను కలిశారు. అనంతరం ఫడ్నవీస్ రాజ్‌భవన్‌లో మాట్లాడారు. బీజేపీ, కూటమి ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన మద్దతు లేఖను గవర్నర్‌కు అందచేసినట్టు చెప్పారు. అనంతరం గురువారం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా మహారాష్ట్ర గవర్నర్ బీజేపీ నేతృత్వంలోని కూటమిని ఆహ్వానించారు.మహారాష్ట్రలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి 230 స్థానాలతో ఘన విజయం సాధించింది. అయితే, ప్రభుత్వ ఏర్పాటుపై కూటమిలో తీవ్ర ప్రతిష్టంభన నెలకొంది. ముఖ్యమంత్రి ఎంపిక, శాఖల కేటాయింపులపై బీజేపీ, శివసేన, ఎన్‌సీపీలపై అంగీకారం కుదరలేదు. దాంతో తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే విషయమై అనిశ్చితి కొనసాగింది.సీఎం, డిప్యూటీ సీఎం టైటిల్స్ కేవలం టెక్నికల్ పదాలే : ఫడ్నవీస్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అన్న టైటిల్స్ కేవలం టెక్నికల్‌గా ఉపయోగించే పదాలే తప్ప వాటికి అంతకన్నా ప్రాధాన్యత లేదని ఫడ్నవీస్ వ్యాఖ్యానించారు. తాను, శిండే, అజిత్ పవార్ ముగ్గురం కలిసి పనిచేస్తాం, కలిసి నిర్ణయాలు తీసుకుంటామని ఆయన తెలిపారు. నిన్న తాను శిండేను కలుసుకుని, ప్రభుత్వంలో భాగస్వామి కావాల్సిందిగా కోరానని చెప్పారు.

ఆనాడు నాకు మద్దతిచ్చారు.. ఈనాడు నేనిస్తా : శిండే

రెండున్నరేండ్ల పాటు ఫడ్నవీస్.. ముఖ్యమంత్రిగా తన అభ్యర్థిత్వానికి మద్దతునిస్తూ గవర్నర్‌కి ఒక లేఖ ఇచ్చారనీ, ఈనాడు తాను ఆయనకు అలాగే మద్దతిస్తానని మహారాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే చెప్పారు. ఫడ్నవీస్‌కు తన వైపు నుంచి పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. సమిష్టి కృషి, నిర్ణయాలతో ముందుకు సాగుతామన్నారు. "నేనేం పొందానన్నది ఇక్కడ ముఖ్యం కాదు. మా చర్యలతో రాష్ట్ర ప్రజలు ఏం పొందుతారన్నది కీలకం" అని ఆయన వ్యాఖ్యానించారు.ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు గురువారం సాయంత్రం ఆజాద్ మైదాన్‌లో జరిగే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు నాలుగు వేల మందికి పైగా పోలీసులు రంగంలోకి దిగారు. రెండు వేల మందికి పైగా ప్రముఖులు, 40వేల మందికి పైగా అభిమానుల కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఏపీ విద్యార్థులకు గుడ్‌న్యూస్




అమరావతి: ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్ తెలిపింది. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం ప్రవేశపెట్టనుంది. ప్రభుత్వ పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇవ్వాలని ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. పండుగ వాతావరణంలో మెగా పీటీఎం నిర్వహించనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావు సూచనల మేరకు నైతిక విలువలపై పాఠ్యాంశాలు చెప్పనుంది. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్యపై మంత్రి లోకేష్ ఇవాళ(మంగళవారం) ఏపీ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభుత్వ కళాశాలల్లో చదివే వారు దాదాపుగా అందరూ పేద విద్యార్థులే. వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే ఉంటుంది. అయితే వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మంత్రి నారా లోకేష్ మధ్యాహ్న భోజన పథకంపై కీలక ప్రకటన చేశారు. పాఠశాలలకు అందిస్తున్న విధంగానే ఇంటర్ చదివే విద్యార్థులకు కూడా ప్రభుత్వమే మధ్యాహ్న భోజనాన్ని అందిస్తుందని మంత్రి లోకేష్ తెలిపారు.

కాగా.. ఇంటర్ కళాశాలల్లో విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులు మధ్యాహ్న సమయంలో భోజనం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కష్టపడి చదువుకోవాలన్న ఆశయంతో ఉదయాన్నే ఇంటి నుంచి కళాశాలలకు వస్తున్నప్పటికీ మధ్యాహ్నం ఆకలి మంటతో అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలో తప్పనిసరి పరిస్థితుల్లో భోజన విరామం తర్వాతి క్లాసులు వినకుండానే చాలామంది ఇళ్లకు వెళ్లిపోతున్నా సందర్భాలు ఉన్నాయి. దీంతో చదువులో విద్యార్థులు వెనకబడిపోతున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు పాఠశాలల మాదిరిగా మధ్యాహ్న సమయంలో ఉచితంగా భోజనం అందించాలని ఏపీ ప్రభుత్వం భావించింది.

తద్వారా సర్కారీ విద్యాసంస్థలపై భరోసా కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ విద్యశాఖ అధికారులను సంప్రదించి పథకం అమలుకు సంబంధించిన ఖర్చు, నిర్వహణ బాధ్యతలను ఎవరికి కట్టబెడితే బాగుంటుందనే వివరాలను తెప్పించింది. ఇందులో భాగంగా ఆయా కాలేజీల్లో రోజువారీ భోజనం తయారీ, ఇతర ఖర్చులకు భారీగా వెచ్చించాల్సి ఉంటుంది. అయితే ఏటా అంత మొత్తాన్ని భరించే పరిస్థితి లేదని భావించిన గత ప్రభుత్వాలు పథకాన్ని పక్కన పెట్టాయి. ఇంటర్మీడియట్ విద్యార్థులకు భోజనం అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోజువారీ భోజనానికి ఎంత ఖర్చవుతుందన్న వివరాలతో ప్రతిపాదనలివ్వాలని అధికారులను కోరారు. కాగా, కాలేజీల్లో మధ్యాహ్న భోజనం లేకపోవడంతో చాలామంది విద్యార్థులు ఇళ్లకు వెళ్తున్నారు. ఫలితంగా హాజరు శాతం పడిపోతోంది.గురుకుల పాఠశాలలో మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఆకస్మిక తనిఖీ

నెల్లూరు: బోగోలు అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో ఇవాళ(మంగళవారం) మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకోవాలని సిబ్బందికి మంత్రి సూచించారు. గురుకులాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. చదువుతోనే సమాజంలో పేదరికం అంతమవుతుందని చెప్పారు. పేదల విద్యకు తమ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# కీలక నిర్ణయాలు.. వాటికి ఆమోదం



అమరావతి: ఏపీ కేబినెట్ పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. ఇవాళ(మంగళవారం) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 10 అంశాలపై కీలకంగా చర్చించారు. పలు పాలసీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 3గంటల పాటు ఈ సమావేశం సాగింది. జలజీవన్ మిషన్ సక్రమ వినియోగంలో జాప్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జల్ జీవన్ మిషన్ డీపీఆర్‌ల స్థాయి దాటి ఎందుకు ముందుకెళ్లట్లేదని అధికారులను సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ప్రతీ ఒక్కరికీ తాగునీరు అందించే ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవట్లేదని ఢిల్లీలోనూ చెబుతున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. బ్యూరోక్రసీ ఆలస్యం కావడం వల్లే మంచి పథకం సద్వినియోగం కావట్లేదని ముఖ్యమంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ మోడ్‌లో పనిచేస్తే జలజీవన్ పథకం అద్భుత ఫలితాలు ఇస్తుందని మంత్రి నారా లోకేష్ వివరించారు.

మాజీ ఎమ్మె ల్యే ద్వారంపూడికి మరో షాక్

జేజేఎం ప్రతీ ఒక్కరికీ రీచ్ అయ్యే అతి పెద్ద ప్రాజెక్ట్ అని లోకేష్ తెలిపారు. పథకాలు సక్రమ వినియోగంపై అధికారులు దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు గట్టిగా చెప్పారు. అధికారులకు పనిపై కమిట్మెంట్ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. అధికారుల్లో అలసత్వం కనిపిస్తోందని మండిపడ్డారు. ఆయా శాఖల్లో కేంద్ర ప్రభుత్వం నిధులు ఉన్నాయని అధికారులు చెప్పాలి కదా అని నిలదీశారు. ఢిల్లీకి వెళ్తే అక్కడి అధికారులందరూ మీ బ్యూరోక్రసీ ఎక్కడుందని అడుగుతున్నారని అన్నారు. మంత్రులు కూడా బాధ్యత తీసుకోవాలని సూచించారు. మంత్రులు కూడా క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని.. ఇలా చేస్తే మంత్రులకు అవగాహన పెరుగుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు.

పులివెందుల, ఉద్దానం, డోన్‌లో తాగునీటి ప్రాజెక్టుల పూర్తికి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. డిసెంబర్12తో కూటమి ప్రభుత్వం ఏర్పడి 6నెలలు పూర్తవుతుంది. ఎవరేం చేశారో సమగ్ర నివేదిక ఇస్తే స్ట్రీమ్ లైన్ చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. లిక్కర్, ఇసుక మాఫియాలను అరికట్టాం, చిన్న చిన్న సమస్యలు ఉన్నా పరిష్కరిస్తామని మాటిచ్చారు. రేషన్ మాఫియాను అరికడుతున్నాం, ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ద్వారా రెవెన్యూ సమస్యలూ పరిష్కరిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. డిసెంబర్ 15వ తేదీన పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం జరపాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఐటీ, టెక్స్‌టైల్, మారీటైమ్ పాలసీలకు మంత్రివర్గం ఆమోదం తెలపింది. పర్యాటక, స్పోర్ట్స్ పాలసీల్లో పలు సవరణలకు కూడా మంత్రివర్గం ఆమోదించింది.

"బియ్యం, భూ దురాక్రమణ మాఫియాలను అరికట్టాలి. కాకినాడ పోర్ట్‌ను వైసీపీ నేతలు బలవంతంగా లాక్కునారు. కాకినాడ సెజ్ కూడా లాగేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.4 వేల కోట్లు పైనే ఉంటుంది. దాని విలువ ఇంకా ఎక్కువ ఉంటుందనీ మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. 7 వేల ఎకరాలు మొత్తం లాగేసుకున్నారు. పోర్ట్ లాగేసుకుని 41 శాతం కేవీరావుకు ఇచ్చేసి 59 శాతం అరబిందో వాళ్లు లాగేసుకున్నారు. ఆస్తులను లాగసుకోవడం రాష్ట్రంలో కొత్త ట్రెండ్...ఇంతకు ముందు మనం ఎప్పుడూ చూడలేదు. జగన్ ప్రభుత్వంలో వ్యవస్థలను బాగా డ్యామేజ్ చేశారు. జగన్ తప్పులు చేసి ఆయనే అరుస్తున్నారు. ఐవీఆర్ఎస్ అభిప్రాయ సేకరణ కూడా చేస్తున్నాం. పథకాలు మీద అభిప్రాయ సేకరణ చేయిస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు.

# మహానంది క్షేత్రం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ ను పరిశీలించిన అధికారులు

**మహానంది డిసెంబర్ 4**

మహానంది క్షేత్రం అభివృద్ధికి సంబంధించి మాస్టర్ ప్లాన్ ను రాష్ట్ర దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ రామచంద్ర మోహన్ పరిశీలించారు.బుధవారం మహానంది క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఈయనకు ఈవో శ్రీనివాస్ రెడ్డి,అధికారులు,అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.వీరు శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దర్శనం అనంతరం ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించగా,వేదపండితులు వేదాశీర్వచనం అందించి,తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం మహానంది క్షేత్రం అభివృద్ధి,మాస్టర్ ప్లాన్ విధి విధానాలు,అమలుపై ఆలయ అధికారులతో చర్చించారు.ఆయన వెంట ఎండోమెంట్ ఇంచార్జ్ ఎస్సి సతీష్,డీఈఈ శ్రీనివాసప్రసాద్,ఆర్జెసి త్రినాథ్,సూపర్డెంట్  బాలాజీ,మహానంది దేవస్థానం ఏఈఓ మధు,ఆలయ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ప్రాణాలతో చలగాటం ఆడొద్దు.

**-మ్యాన్ హోల్ కు మరమత్తులు చేపట్టండి**

**- పట్టించుకోని అధికారులు ,నాయకులు**

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 04 . (**

నంద్యాల పట్టణంలో లక్షలు,లక్షలు పన్నులు చెల్లిస్తున్న మౌళికసదుపాయలు కల్పించడంలో రాజకీయ నాయకులు,అధికారులు ఘోరంగా విఫలం అయ్యారు.పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా చిన్నపాటి గుంతలు కూడా పూడ్చలేని పరిస్థితి నంద్యాల మున్సిపాలిటీ ది.నంద్యాల కంటే గ్రామీణ ప్రాంతాలు మేలు అన్న విధంగా తయారైంది.వివరాల్లోకి వెళితే పాల్ టెక్నిక్ కలా శాల, భరతమాత దేవాలయం నుండి బాలాజీ కాంప్లెక్స్ వెళ్లే దారిలో ఉన్న మ్యాన్ హోల్ కు పైన ఉన్న ప్లేట్ లేదని మూడు నెలలుగా మున్సిపల్ అధికారుల దృష్టికి,సచివాలయం సిబ్బందికి,వార్డ్ కౌన్సిలర్ కు సమస్యను వివరించినా ఫలితం శూన్యంగా మారింది.రోజు కళాశాలకు, స్కూల్ కు  వెళ్ళేవారు,రాత్రి వేళల్లో అటు వైపు వెళ్లే వారు మ్యాన్ హోల్ కనపడక ప్రమాదాల భారిన పడ్డారు.పలువురు విద్యార్థులకు , వృద్ధుల కు తీవ్ర గాయాలు అయినట్టు



తెలుస్తోంది.నిన్న రాత్రి ముగ్గురు విద్యార్థులు క్రింద పడినట్టు తెలుస్తోంది.పిర్యాదు చేస్తే మున్సిపల్ అధికారులు దురుసుగా మాట్లాడుతున్నారని,నిధులు లేవు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని కాసురుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.నంద్యాల నేతలు అంటే మున్సిపల్ అధికారులు పుచిక పుల్లలా తీసివేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.కొందరు అధికారులు ఏకంగా లక్షలు ఇచ్చి పోస్టింగ్స్ తెచ్చుకున్నామని ,డబ్బులు ఊరికే రావు అంతా మా ఇష్టం అని అధికారులు ప్రవర్తిస్తున్నారు.అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





# అదాని అవినీతి లంచాల భాగవతాన్ని ప్రచారం చేస్తున్న ప్రజాసంఘాలు

**పాములపాడు డిసెంబర్ 4**

అదాని గ్రూప్ సంస్థలు ఉత్పత్తి సౌర విద్యుత్తును దేశంలోని వివిధ విద్యుత్ సంస్థలు కొనుగోలు చేయడానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు ప్రధాని గ్రూపు వారు భారీగా మడుగులో చెల్లించారు దీనిపై అమెరికా కోర్టులో కేసు నమోదు కావడం జరిగినది దాదాపు ఈ ముడుపులు మొత్తం అందులో ఇప్పటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెద్దలకు కోట్లు మొత్తం 1750 కోట్లు ముట్టినవి చెప్పారని అభియోగం దీంతో గౌతమ్ అదోని ఒక అంతర్జాతీయ మోసగాడిగా మరోసారి రుజువైందన్నారు. ఈ కుంభకోణంలో కేంద్రానికి సంబంధం ఉందని ఈ విద్యుత్ ఒప్పందంపై సిపిఎం పార్టీగా మొదట్నుండి పైకి ఒప్పందం వ్యతిరేకిస్తుందనీ, ఆనాడే ఆధారతో సహా లెక్కలు చూపించి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించడం జరిగిందన్నారు. నేడు అవి ఘోరంగా మారాయి తెలుగుదేశం ప్రభుత్వం ఇప్పుడు అదానితో ఒప్పందం రద్దు చేసుకోవడానికి సిద్ధంగా లేదన్నారు. ఆనాడు వ్యతిరేకించి, ఇప్పుడు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారన్నారు.  ఇప్పుడు ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో బిల్లులు పెంచుతున్నారు. ఇప్పుడు ప్రజలపై విద్యుత్ బారాలు దాదాపు తొమ్మిది వేల కోట్ల రూపాయలు ట్రూ ఆఫ్  చార్జీల పేరుతో నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలపై భారాలు వేయడానికి సిద్ధంగా ఉన్నదన్నారు. గత ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని చేసుకున్నదనీ, అదే ఒప్పందాన్ని ఈ ప్రభుత్వం అమలు చేస్తుందనీ,మనం వీటిని తీవ్రంగా వ్యతిరేకించాలని, సిపిఎం పార్టీ, ప్రజాసంఘాలు ప్రజల్లో చర్చ జరగాలని చెప్పేసి, 2000



కాపీలతో పత్రికా ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు  రైతు సంఘం సీనియర్ కామ్రేడ్ బి.రామేశ్వరరావు, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి టి.వెంకటేశ్వరరావు, కౌలురైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డి.స్వామన్న, కె.వి పిఎస్ మండల నాయకులు ఎం.రాజు మరియు ఈ.రంగస్వామి, శ్రీనివాసులు, ఎస్. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కనకయ్య కొట్టాల వాడాల నాసిరకంగా తారు రోడ్డు నిర్మాణ పనులు

**-ఎమ్మార్పీఎస్**

**పాములపాడు డిసెంబర్ 4**

పాములపాడు నుండి కనకయ్య కొట్టాల వాడాల రోడ్డు నిర్మాణ పనులు  నాణ్యతలే కుండ నాసిరకం రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని  ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎల్ స్వాములు మాదిగ పాములపాడు జనసేన నాయకులు జి సాయికృష్ణలు ఆరోపించారు ఈ సందర్భంగా స్వాములు సాయి కృష్ణ మాట్లాడుతూ  రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గ్రామాలకు రోడ్లు బాగుండాలని ఒక దృఢమైన సంకల్పంతో కోట్ల రూపాయలు రోడ్లకు శాంక్షన్ చేశారు దాంట్లో భాగంగానే నంద్యాల జిల్లా పాములపాడు మండల కేంద్రం నుండి మిట్ట కందల కనకయ్య కొట్టాల మీదుగా వాడాల వరకు అక్కడక్కడ నిర్మించిన తారు రోడ్డు నాసిరకంగా వేసి కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నాడని వారు అన్నారు. పాత రోడ్డుపై ఎలాంటి గీరుకలు పెట్టకుండా గెలగకుండా వేయడం వలన తొందరగా కొత్తగా వేసిన రోడ్డు పాడైపోతుందని రోడ్డుకి ఇరువైపులా మట్టిని వేరే చోట నుండి తొలకుండా రోడ్డుకు ఇరువైపులా రోడ్డును తోగి రోడ్డును మరింత చిన్నదిగా చేశారని వారు ఆరోపించారు. రోడ్డు కు ఇరువైపులా ఎలాంటి క్లూరింగ్ గాని రోలింగ్ అని చేయకుండా ఉండటం వల్ల నిన్న కురిసిన చిన్న వానకు మట్టి కొట్టుకుపోయిందని వారి ఆరోపించారు. రోడ్డు



అధికారులు పర్యవేక్షణ లోపం వలన కాంట్రాక్టర్ ఇష్టం వచ్చినట్లు రోడ్డు వేశారని వారు ఆరోపించారు పాములపాడు నుండి మిట్ట కందల కనకయ్య కొట్టాల తూ డుచెర్ల వాడాల మీదుగా వెలుగోడు నంద్యాలకు రోజుకు వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతున్నాయని ఈ రద్దు వలన నాసిరకంగా వేసిన రోడ్డు తొందరగా పాడైపోతుందని వారు అన్నారు. ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవడానికి ప్రయత్నించిన కాంట్రాక్టర్ పై వెంటనే రాష్ట్ర రోడ్డు రవాణా అధికారులు  చర్యలు తీసుకోవాలని లేదంటే అధికారులపై కాంట్రాక్టర్ పై జిల్లా కలెక్టర్ గారికి మరియు లోకాయుక్త కోర్టులో ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతులు లాజరు వెంకటమ్మ మదర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

## సూర్య ఘర్ స్కీమ్ ని సద్వినియోగం చేసుకోవాలి



**డిసెంబర్ : 04**

డోన్ సబ్ డివిజన్ ఇంజనీర్ నాగేంద్ర  డోన్ టౌన్ రూరల్ స్టాఫ్ తో సూర్య ఘర్ గురించి పట్టణంలో మరియు గ్రామాలలో వివరించి వారి నుంచి దరఖాస్తులు నమోదు చేపించాల్సిందిగా కోరారు. సూర్య ఘర్ ద్వారా ఇంటిపై 10 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసుకొని ఈ సోలార్ సిస్టం ద్వారా మొదటి 3 యూనిట్లు విద్యుత్ వినియోగదారుడు ఉచితంగా వినియోగించుకోవచ్చని మిగిలిన యూనిట్స్ ని నెట్ మీటరింగ్ ద్వారా అమ్ముకోవచ్చు అన్నారు. అలాగే మూడు కిలోవాట్ల విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ఒక లక్ష ,45 వేలు ఖర్చు అవుతుందని అందులో 78000 వేలు రూపాయలు సబ్సిడీ ఇస్తుందన్నారు.సూర్య ఘర్  యోజన పథకం సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ నాగేశ్వర రెడ్డి, జేఈలు. నాగరాజు, శివ,కుషిధర్, విద్యుత్ సిబ్బంది లైన్ ఇన్స్పెక్టర్, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో పనులు కల్పించాలి



**కొత్తపల్లి: డిసెంబర్ 4**

ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా వేతనదారులకు పనులు కల్పించాలని ఏపీఓ హరికృష్ణ సూచించారు. బుధవారం స్థానికి కార్యాలయంలో సిబ్బందితో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు పూర్తి అయ్యాయి కాబట్టీ గ్రామాలలో ప్రజలకు అడిగిన వెంటనే పనులు కల్పించాలని సూచించారు. పనులు కల్పించని ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా రెండు సంవత్సరాలకు ఉపయోగపడేలా కొత్తపనులనులి గుర్తించాలని చెప్పారు. గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కావాల్సిన వారు జాబుకార్డు కలిగిన ప్రతి ఒక్కరు స్థానిక గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్లకు డిమాండ్ పత్రాలు ఇవ్వాలని తెలపారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఆజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు ఆపాలి





**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 4**

హిందూ ఐక్య వేదిక అధ్వర్యంలో బుధవారం ఆళ్లగడ్డ లో బంగ్లాదేశ్‌లో హిందువులపై దాదులు ఆపాలని, హిందువుల రక్షణ కై ఆ దేశ ప్రభుత్వం చర్యలు వెంటనే  చేపట్టాలనీ , అలాగే బంగ్లా జాతియులను ఆధుకున్న ఇస్కాన్ సంస్థ ప్రతినిధి చిన్మోయ్ కృష్ణ దాస్ ను వెంటనే విడిదల చెయ్యాలని ర్యాలీ చేశారు. అనంతరం పట్టణంలోని నాలుగు రోడ్ల సెంటర్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ దేశం లో హిందూవుల ఐక్యతే దేశానికి ధర్మానికి హిందువులకు క్షేమమనితెలిపారు. ఈ కార్యక్రమములో న్యాయవాదులు నీలకంతేశ్వరం బోర్ రెడ్డి లక్ష్మి రెడ్డి , ఆవుల భాస్కర్ రెడ్డి  నిత్య తృప్తదాస్  , కేశవ దాస్ శ్రీనివాస్ రెడ్డి ఆదినారాయణ రెడ్డి తదితరులు పాలగొన్నారు.

## కంబాలపల్లి లో యువకుడు గల్లంతు...

**ఆత్మకూరు డిసెంబర్ 4 ( నంది పత్రిక) :**




మండల పరిధిలోని  గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. బంధువుల అంతక్రియలకు వచ్చిన కురువ మధు అనే వ్యక్తి కేసీ కెనాల్ లో గల్లంతైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. తెలంగాణ రాష్ట్రం గద్వాల జిల్లా మనపాడు గ్రామానికి చెందిన కురువ మధు పాములపాడు మండలం కంబాలపల్లి లో తమ బంధువులు చనిపోతే అంత్యక్రియలకు హాజరై అంత్యక్రియలు ముగిసిన తర్వాత కేసికెనాల్లో స్నానం చేసేందుకు వెళ్లి గల్లంతయినట్లు బంధువులు పేర్కొన్నారు. అంత్యక్రియలకు వచ్చి గల్లంతవడం పట్ల గ్రామస్తులు దిగ్భ్రాంతికి లోనయ్యారు.

## ప్రమాదవశాత్తు కేసీ కెనాల్ లో యువకుడు గల్లంతు

**-: పాములపాడు డిసెంబర్ 4**



మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామ సమీపంలో తెలంగాణ ప్రాంతానికి చెందిన మధు అనే యువకుడు కేసీ కెనాల్ లో గల్లంతయినట్లు స్థానికులు తెలిపారు స్థానికులు తెలిపిన వివరాల మేరకు యువకుని బంధువుల అంత్యక్రియలకు హాజరై కేసీ కెనాల్ లో స్నానం చేసేందుకు దిగి గల్లంతైనట్లు తెలిపారు కేసీ కెనాల్ లో నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో యువకుడు ఈదలేక నీటి ప్రవాహానికి కొట్టుకుపోయినట్లు చుట్టుపక్కల వారు తెలిపారు యువకులు కొరకు ఎంత

గాలించిన ఆచూకీ లభించలేదు

# 2024-25 ఏడాదికి రాష్ట్ర బడ్జెట్లో బిసిల సంక్షేమానికి రూ.39వేల 7 కోట్లు కేటాయింపు

-బిసి కార్పొరేషన్ ద్వారా పలు స్వయం ఉపాధి పథకాలకు రూ.1977 కోట్లు

-ఆర్థికంగా వెనుకబడిన కులాల సంక్షేమానికి రూ.10,274 కోట్లు కేటాయింపు

-కాపు కార్పొరేషన్ కు రూ. 4,647 కోట్లు నిధులు కేటాయింపు:

-రాష్ట్ర చరిత్రలోనే ఈఏడాది బడ్జెట్లో బిసిలకు అత్యధిక నిధులు

-ప్రతి ఇంటి నుండి ఒక వ్యాపార వేత్తను తయారు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

-బిసి అభ్యర్థుల కోసం 26 జిల్లాల్లో డిఎస్సి ఉచిత కోచింగ్ కేంద్రాలు ప్రారంభమయ్యాయి

-రాష్ట్ర బిసి,ఇబిసి సంక్షేమం,చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత



అమరావతి, చీఫ్ బ్యూరో
డిశంబరు 4

రాష్ట్రంలోని బడుగు,బలహీన వర్గాలసామాజిక,ఆర్థిక,రాజకీయ అభివృద్ధే లక్ష్యంగా ఎన్డిఏ ప్రభుత్వం బిసిలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ఈఏడాది రాష్ట్ర బడ్జెట్లో రూ.39వేల 7 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందని ఇది రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక నిధులు కేటాయించిన ప్రభుత్వంగా నిలిచిందని రాష్ట్ర బిసి,ఇబిసి,చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు.బుధవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ నుంచి నేటి సీఎం చంద్రబాబు వరకు బీసీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నదనేందుకు బిసిల అభ్యున్నతికి ఇంత పెద్దఎత్తున ఈఏడాది నిధుల కేటాయింపే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా మంత్రి పేర్కొన్నారు.అదే విధంగా బిసి-ఎ,బి,డి,ఇ వర్గాలకు ఏడు కార్పొరేషన్ల ద్వారా వివిధ పథకాలకు రూ.17వేల 319 కోట్లను కేటాయించడం కూడా మంచి శుభ పరిణామమని మంత్రి అన్నారు.బీసీ కార్పొరేషన్ ద్వారా వివిధ స్వయం ఉపాధి పథకాల కింద రూ.1,977.53 కోట్ల సబ్సిడీ రుణాలను అందజేయనున్నట్టు మంత్రి సవిత పేర్కొన్నారు.వాటిలో రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ (50%) రూ.1,046.76 కోట్లు,ఎన్బిసిఎఫ్డిసి టర్మ్ లోన్ల కింద రూ.129.29 కోట్లు, బ్యాంకు రుణంగా రూ.778.42 కోట్లు,లబ్ధిదారు వాటా(10%)గా రూ.22.96 కోట్లు మొత్తం కలిపి రూ.1,977.53 కోట్లు సబ్సిడీ రుణాలుగా అందించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.దానివల్ల మొత్తం 1,33,849 మందకి ప్రయోజనం కలగనుందని తెలిపారు.26 జిల్లాల్లో డిఎస్సి ఉచిత కోచింగ్ కేంద్రాలు ప్రారంభమం-త్వరలో సివిల్ సర్వీస్ కోచింగ్ కేంద్రాలు ప్రారంభం: రాష్ట్రంలోని వివిధ బిసి వర్గాల అభ్యర్థులకు 26 జిల్లాల్లో ఉచిత డిఎస్సి కోచింగ్ కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని మంత్రి సవిత్ పేర్కొన్నారు.అదే విధంగా త్వరలో సవిల్ సర్వీస్ ఉచిత కోచింగ్ కేంద్రాలను ప్రారంభించనున్నట్టు మంత్రి తెలిపారు.ఆర్థికంగా( ఈ డబ్ల్యూ ఎస్) వర్గాలకు కూడా బడ్జెట్లో అధిక నిధులు కేటాయింపు

రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన( ఈ డబ్ల్యూ ఎస్ ) వర్గాల వారి అభ్యున్నతికి ఈప్రభుత్వం అన్ని విధాలా కట్టుబడి ఉందని మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్లో ఈవర్గాలకు 7కార్పొరేషన్లకు రూ.10,273.80 కోట్లు కేటాయించడం జరిగిందని వివరించారు.ఆవివరాలు ఈకింది విధంగా ఉన్నాయి.



వివరాలు
రూ.కోట్లలో...క్ర.సం.కార్పొరేషన్ డిబిటి స్కీమ్స్ఆర్థిక పథకాలు బడ్జెట్ కేటాయింపు1 కాపు కార్పొరేషన్ 4,429.20 217.80 4,646.992 రెడ్డి కార్పొరేషన్ 1,862.12 64.82 1,926.943 కమ్మ కార్పొరేషన్ 1,820.78 73.90 1,894.684 ఈ బీసీ వెల్ఫేర్ 645.42 56.32 701.735ఆర్యవైశ్య కార్పొరేషన్ 492.87 29.09 521.966క్షత్రియ కార్పొరేషన్ 298.95 11.94 310.887బ్రాహ్మణ కార్పొరేషన్ 248.88 21.73 270.61 మొత్తం 9,798.20 475.60 10,273.80అంతేగాక కాపు కార్పొరేషన్ మినహా 6 కార్పొరేషన్ల కింద 383.41 కోట్ల సబ్సిడీ రుణాలు అందజేయనున్నట్టు మంత్రి సవిత వివరించారు.దీనివల్ల 59,309 మందికి లబ్ది కలుగుతుందని చెప్పారు.ఈరుణాల్లో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ(50%) రూ.257.80 కోట్లు, బ్యాంకు రుణం లబ్ధిదారునివాటా రూ.125.61 కోట్లుగా ఉందని తెలిపారు.మొత్తంరూ.383.41 కోట్లు రుణాలుగా అందించనున్నట్టు మంత్రి పేర్కొన్నారు.క్ర.సం.పథకంలబ్ధిదారులుమొత్తం(కోట్లలో)1. స్వయం ఉపాధి పథకాలు 5,879 101.862. వ్యవసాయం అనుబంధ కింద 1,38469.19 మినీ డెయిరీ యూనిట్ల ఏర్పాటుకు3. ఈ డబ్ల్యు ఎస్ నిరుద్యోగ యువతతో 1,00180.16 జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటు4. ఈ డబ్ల్యు ఎస్ సాధికారితకు 45,772 114.43ఫ్యాషన్ డిజైనింగ్/టైలరింగ్ లో శిక్షణ5. మహిళా సాధికారితకు 1,831 9.14ఈవెంట్ మేనేజ్ మెంట్ లో శిక్షణ6. హాస్పటాలిటీ సెక్టార్ లో3,4428.63షార్టు టెర్మకోచింగ్ మొత్తం 59,309 383.41 లికాపు కార్పొరేషన్ కు రూ.4,647 కోట్లు నిధులు కేటాయింపు: ఈఐదేళ్ళ కాలంలో కాపుల సంక్షేమానికి రూ.15 వేల కోట్లు కేటాయిస్తామని ఎన్నికల్లో చెప్పిన విధంగా మొదటి ఏడాది రూ.4,646.99 కోట్లు కేటాయించామని మంత్రి సవిత వివరించారు.కాపు యువత, మహిళల ఆర్థికాభివృద్ధికి రూ.496.79 కోట్ల సబ్సిడీ రుణాలు అందజేయనున్నట్టు తెలిపారు.ఆవివరాలు ఈకింది విధంగా ఉన్నాయి.రాష్ట ప్రభుత్వం సబ్సిడీ మొత్తం రూ.217.79 కోట్లు,బ్యాంకు రుణం రూ.229.25 కోట్లు,లబ్ధిదారుల వాటా రూ.49.75 కోట్లు కలిపి రూ.496.79 కోట్లని మంత్రి సవిత వివరించారు.వివిధ పథకాల కింద అందించే రుణాలు ఈకింది విధంగా ఉన్నాయి.క్ర.సం. పథకాలు లబ్ధిదారులు మొత్తం(కోట్లలో)1. స్వయం ఉపాధి పథకాలు 13,750 432.502. ఎం ఎస్ ఎం ఈ గ్రూప్స్ 13032.503.కాపు మహిళల సాధికారితకు 10,000 25.00 స్కిల్ డవలప్ మెంట్ ట్రైనింగ్ 4. చంద్రన్న విద్యోన్నతి 2700 3.04డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ కోచింగ్5.మహిళలకు ఈవెంట్ మేనేజ్ మెంట్ 1500 3.75 శిక్షణ మొత్తం 28,080 496.79 ప్రతి ఇంటి నుండి ఒక వ్యాపార వేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో సియం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డిఏ ప్రభుత్వం ఎంఎస్ఎంఇలు,బిసి కార్పొరేషన్ ద్వారా యూనిట్లను ఏర్పాటు చేస్తోందన్నారు.రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సబ్సిడీ రుణాలను అందింస్తామని మంత్రి స్పష్టం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా వివిధ బిసి సంక్షేమ వసతి గృహాల్లో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర బిసి సంక్షేమశాఖ కార్యదర్శి పోలా బాస్కర్,ఆశాఖ సంచాలకులు డా.మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం...

సిరివెళ్ల:: డిసెంబర్ 4.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సిరివెళ్ల మండలంలోని భవిత కేంద్రం నందు దివ్యాంగుల దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.మండల విద్యాధికారులు శ్రీ శంకర్ ప్రసాద్ గారు మరియు శ్రీ నాగార్జున రెడ్డి గారు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా మరియు పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా దివ్యాంగ విద్యార్థుల అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు కల్పించుచున్నది, అలాగే దివ్యాంగ పిల్లల విద్యాభివృద్ధి కొరకు భవిత కేంద్రాల నిర్వహణ, ఫిజియోథెరపీ క్యాంపుల నిర్వహణ, తీవ్ర అతి తీవ్ర వైకల్యం గల విద్యార్థుల కొరకు ఇంటి వద్ద విద్యా కార్యక్రమం అలాగే వీరికి రవాణా భత్యము, ఎస్కార్ట్ భత్యము ?:3000/ హెూం బేస్డ్ ఎడ్యుకేషన్ అలవెన్స్, అలాగే దివ్యాంగ బాలికల కొరకు అదనంగా స్టైఫెండ్ అలవెన్స్,?:2000/- ఏడాదికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు.భవిత కేంద్రం సిర్వెల్ నందుపనిచేసే సహిత విద్య ఉపాధ్యాయులు %%. మధు సుధన్ రెడ్డి గారు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల ఉన్నత విద్యాభివృద్ధి కొరకు ఉన్నత పాఠశాల స్థాయిలో ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకం చేయడం జరిగిందన్నారు. కనుక



దివ్యాంగ విద్యార్థులు ఎవరు కూడా విద్యకు దూరంగా ఉన్నత చదువులు చదువుకోవాలని కోరారు.భవిత కేంద్రం సిర్వెల్ నందు పనిచేసే సహిత విద్య ఉపాధ్యాయులు శ్రీ పుష్పాలత గార్లు మాట్లాడుతూ బధిర పిల్లల కొరకు మరియు బుద్ధిమాంద్య విద్యార్థులకు భవిత కేంద్రం నందు ప్రత్యేక శిక్షణా ఇవ్వడం జరుగుతుందన్నారు. అందరూ వక్తల సందేశంల అనంతరం గత రెండు రోజులుగా దివ్యాంగ విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలు నందు గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారులు శ్రీ శంకర్ ప్రసాద్ గారు, శ్రీ నాగార్జున రెడ్డి గారు మరియు మండల ప్రాథమిక పాఠశాల )ప్రధానోపాధ్యాయురాలు అక్తర్ ఉన్నిసా గార్ల చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేయడం జరిగింది.

## కంది పంటను పరిశీలించిన. ఏవో కృష్ణారెడ్డి



జూపాడుబంగ్లా డిసెంబర్ 4

మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బి. కృష్ణా రెడ్డి గారు పొలాలను సంధర్శించి కంది,శనగా,మినుములు పంటలు సస్య రక్షణ ,రక్షక పంటలుగురించి తెలియచేశారు.అనంతరం రైతు సేవా కేంద్రం నందు సమావేశం ను నిర్వహించి ప్రధాన మంత్రి ఫసల్ భీమా కింద రైతులు పంటలకు భీమా ప్రీమియం మీ సేవా కేంద్రం లో చేయవలసిఉంది అని మరియు రైతులు రబిలో వేసిన పంటలను పంట నమోదు చేసుకోవాలాలేనని కోరడమైనది , ఈ కార్యక్రమం లో గ్రామ రైతులు ఏఈవో శేఖర్ వీఏఏ బాబు పాల్గొన్నారు.

## పల్లె పండగ గ్రామాల్లో మమ్మ రంగ అభివృద్ధి పనులు.....



-నాణ్యత ప్రమాణాలు పాటించాలి....
-మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో డ్రైనేజీలు, సిసి రోడ్లు నిర్మాణాలు.....

సిరివెళ్ల :: (డిసెంబర్ 4)

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల అనుసరంగా రాష్ట్ర అభివృద్ధిలో సాగుతున్న నేపథ్యంలో సిరివెళ్ల పంచాయతీ పరిధిలో మాహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం నిధులతో సిసి రోడ్లు నిర్మాణాలు, డ్రైనేజీ పనులను మండల కేంద్రంలోని స్థానిక ఆకు తోట పేటలో దేవాలయం నుండి ముద్దారి పేట వరకు పి ఆర్ ఏ ఈ. రవి కుమార్ పరిశీలించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు. చేసినప్పటికీ పనులు సంతృప్తిగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్లు శ్రీనాథరెడ్డి, శ్రీకాంత్ ,తదితరులు ,పాల్గొన్నారు.

## అమరులైన పోలీసుల కుటుంబాలకు అందించే తక్షణ సాయాన్ని రూ.లక్షకు పెంచిన కూటమి ప్రభుత్వం

అమరావతి చీఫ్ బ్యూరో డిసెంబర్ 4 నంది పత్రిక

"ప్రజాక్షేమమే పరమావధిగా అహర్నిశలు విధులు నిర్వర్తించే పోలీసుల సంక్షేమం కూటమి ప్రభుత్వ కర్తవ్యం" అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలను ఆచరణలో పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విధినిర్వహణలో ప్రమాదవశాత్తు లేదా ఆకస్మికంగా లేదా అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ కుటుంబాలకు అందించే తక్షణ సాయాన్ని మూడు రెట్లు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గతంలో అంతిమ సంస్కారాల కోసం అందించే రూ.25వేల ప్రభుత్వ సాయాన్ని ఏకంగా రూ.లక్షకు పెంచుతూ ప్రభుత్వం జారీ చేసింది

## డైరీ పాలకవర్గ సభ్యుల ఎన్నికకు నామినేషన్లు

కొత్తపల్లి: డిసెంబర్ 4 (

విజయ పాలడైరీ పాలకవర్గ సభ్యులకు ఎన్నికకు నామిషేన్లు నిర్వహించినట్లు విజయపాలడైరీ ఆత్మకూరు యూనిట్ మేనేజర్ శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో డైరీ పాలకవర్గ సభ్యుల ఎన్నికకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. విజయపాల డైరీలో పాలకవర్గ సభ్యులకు రెండు స్థానాలకు నామినేషన్లు నిర్వహించామన్నారు. ఈ స్థానాలకు సోమల రవీంద్రారెడ్డి, గందం మహేశ్వర రెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు మాత్రమే నామినేషన్లు వేశారని తెలిపారు. వీటిని నంద్యాల కార్యాలయానికి పంపించామన్నారు. తదుపరి ఎన్నికలను ప్రధాన కార్యాలయం ఆదేశాలతో నిర్వహిస్తామన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదు

-మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 15 రోజులు జైలు శిక్ష

-రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ ఇస్మాయెల్



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 04 . (నంది పత్రిక ):

నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ వద్ద నంద్యాల రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ ఇస్మాయెల్ సిబ్బందిచే డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ చేయచుండగా మద్యం సేవించి ఉండి రోడ్డుపైన వాహనాలు నడుపుతూ పట్టు పడిన వ్యక్తిని విచారించి స్వాధీనంలోనికి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టు నందు చార్జి షీట్ దాఖలు చేసి, నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రామభూపాల్ రెడ్డి ముందు హాజరుపరచగా గౌరవ జడ్జి ముద్దాయి లకు 15 రోజులు జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.మద్యం సేవించి పట్టుబడిన వ్యక్తి వివరాలులి పామన్న నరసింహులు, వయస్సు 35 సంవత్సరాలు, తండ్రి బాలుగ్రం వెంకటాచలం కాలనీ, నంద్యాల టౌన్ 15 రోజులు జైలు శిక్ష విధించడమైనది. ఈ సందర్భంగా నంద్యాల రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరం. మద్యం సేవించి వాహనం నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి మరణించే అవకాశం ఉంది. కావున మీరు ప్రమాదంలో పడటమేకాకుండా ఇతరులను కూడా ప్రమాదంలో పడవేసే అవకాశం ఉంటుంది. కావున మద్యం సేవించి వాహనం నడపరాదని విజ్ఞప్తి చేశారు.

## ఒంటరి వృద్ధుడికి ఆర్థిక సహాయం అందించిన జ్ఞాన నిధి సేవా సంస్థ.

బేతంచెర్ల డిసెంబర్ 4(



బేతంచెర్ల జ్ఞాన నిధి సేవా సంస్థవారు మంగళవారం నాడు, బేతంచెర్ల పట్టణంలోని దుర్గా పేట కాలనీకి చెందిన నారపు గాళ్ళ చిన్న నాగశేషులు ( సత్తార్ ) అను ఒంటరి వృద్ధుడుకి 3 జతల నూతన వస్త్రములు, చలి కోర్టు తోపాటు 2 నెలలకు సరిపోవు నిత్యావసరసరుకులనుఉచితంగా అందజేయడం జరిగింది.

## డిసెంబర్ 14 వ తేదీన జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయండి

కర్నూలు నంది




గౌరవ జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మరియు జిల్లాన్యాయసేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి కబర్ది ఆదేశాల మేరకు డిసెంబర్ 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్ ను, జిల్లా కోర్టు, మున్సిఫ్ కోర్టు ఆవరణం మరియు అన్ని మండల న్యాయసేవాధికార సంస్థలలో నిర్వహిస్తామని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి తెలిపారు. బుధవారం జిల్లా న్యాయ సేవ సదన్ నందు డిసెంబర్ 14 న జరిగే జాతీయ లోక్ అదాలత్ పై జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మేజిస్ట్రేట్ టి జ్యోత్స్నాదేవి, ఎక్సైజ్ మేజిస్ట్రేట్ ఎం సరోజినమ్మ మాట్లాడతూ పోలీసులు వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారమయ్యే దిశగా కృషి చేయాలనీ కోరారు. ఈ సదస్సులో కర్నూలు టౌన్ సి.ఐలు, ఎస్.ఐలు, ట్రాఫిక్ పోలీసులు, కోర్ట్ కానిస్టేబుల్లు పాల్గొన్నారు.



## విద్యాశాఖ అధికారుల అసంబద్ధ నిర్ణయాలను రద్దు చేయాలి : యుటిఎఫ్



డోన్, డిసెంబర్ :04

వైసిపి ప్రభుత్వ పరిపాలనకు టీ డి పి ప్రభుత్వ పరిపాలనకు పెద్దగా తేడా లేదనే విధంగా విద్యాశాఖ అధికారుల నిర్ణయాలు ఉంటున్నాయని, ఇలాంటి అసంబద్ధ నిర్ణయాలను రద్దు చేయాలని కోరుతూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో డోన్ మండల విద్యాధికారి ప్రభాకర్ కి వినతిపత్రం అందచేసినట్లు డోన్ మండల అధ్యక్షులు లక్ష్మీ నాయక్ ప్రధాన కార్యదర్శి గోపాల్ జిల్లా సాంస్కృతిక కన్వీనర్ సంజీవరాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా శాఖ అధికారులు ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వులలో ఉపాధ్యాయులు 10 శాతం మించి సెలవులు పెట్టరాదనే ఆంక్షలు,10వ తరగతి పరీక్షలకు సంసిద్ధత పేరుతో విడుదల చేసిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక, పాఠశాల పని వేళల్లో పెంపు,విద్యార్థుల వివరాలు అపార్ లో నమోదు తదితర అసంబద్ధ నిర్ణయాల కారణంగా ఉపాధ్యాయులు ఆందోళనకు గురవుతున్నారని, అనారోగ్యం బారిన పడిన వారికి సైతం సెలవులు మంజూరు చేయకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ అసంబద్ధ నిర్ణయాలు ఉపాధ్యాయులను తీవ్ర ఆందోళనకు,మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నాయని కావున విద్యాశాఖ అధికారులు ఈ అసంబద్ధ నిర్ణయాలను రద్దు చేసి పునః సమీక్ష చేయాలని, ఒత్తిడి లేని వాతావరణంలో ఉపాధ్యాయులు స్వేచ్ఛగా పనిచేసే విధంగా అధికారుల నిర్ణయాలు ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ప్రసాద్,రియాజ్, శ్రీనివాసులు, సుమన్, భార్గవి,వెంకటేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కూలీలకు పని కల్పించుట 100 రోజులు కంప్లీట్ చేయండి

-సి డి సి ఎల్ ఆర్ సి కోర్స్ డైరెక్టర్ ఎర్రమల

కర్నూలు





కూలీలకు పని కల్పించుట 100 రోజులు కంప్లీట్ చేయండి.బుధవారం మీటింగ్లు ఉపాధి హామీ సిబ్బందితో ఎంపీడీవో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సి డి సి ఎల్ ఆర్ సి కోర్స్ డైరెక్టర్ ఎర్రమల హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో కూలీలకు పని కల్పించుట 100 రోజులు కంప్లీట్ చేయడము పని దినాలు జనరేట్ చేయడం పశువుల షెడ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. అంతేకాకుండా పలు అంశాల గురించి చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏపీవో, ఎనర్జీ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన సీఐ రాము,


ఆత్మకూరు డిసెంబర్ 04




ఆత్మకూరు అర్బన్ నూతన సీఐగా రాము బుధవారం బాధ్యతలు చేపట్టారు నంద్యాలలో విఆర్ లో ఉన్న సీఐ రామును ఆత్మకూరు అర్బన్ సిఐ గా పోస్టింగ్ ఇచ్చారు.ఇక్కడ సీఐ ఓబులేసును కడప చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ సిఐగా బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతన సీఐ రాము మాట్లాడుతూ ఎవరైనా సరే శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,పేకాట,నాటు సారా, మట్కా లాంటి అసాంఘిక కార్యక్రమాలకు ఎవరు పాల్పడిన ఉపేక్షించమన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు సంప్రదించాలని సిఐ రాము అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐని పలువురు అభినందించారు.

# బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇచ్చి జిల్లా అభివృద్ధికి సహకరించండి




### -మానవతా దృక్పథంతో లబ్ధిదారులకు చేయూతనివ్వండి
### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాలి

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 04 .

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల రుణ మంజూరులో బ్యాంకర్లు నిరాసక్తత చూపుతున్నారని రాష్ట్రస్థాయి బ్యాంకులు కేటాయించిన లక్ష్యం మేరకు విరివిగా రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ పథకాల రుణ మంజూరుపై సంబంధిత అధికారులు, బ్యాంకర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహారావు, ఎల్ డి ఎం రవీంద్ర కుమార్, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిశ్రమవర్ధక శాఖ అధికారి గోవిందు నాయక్, మత్స్యశాఖ జెడి రాఘవరెడ్డి, , ఏపీజీబీ రీజినల్ మేనేజర్ వెంకటరమణ, ఎస్బిఐ రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో సిసిఆర్సి కార్డులు మంజూరు చేసిన కౌలు రైతులకు రుణాలు ఇవ్వడంలో బ్యాంకర్లు విఫలమయ్యారని...అన్నం పెట్టే రైతులను ఆదుకోవడానికి బ్యాంకర్లు ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఆర్ఓఎఫ్ఆర్ భూములకు, సూక్ష్మసేద్య పరిశ్రమలకు, మహిళా సాధికారత ఉపాధికి, విద్యా రుణాలు, గృహ రుణాలు, చేనేత రుణాలు, తదితర ప్రాధాన్యత రంగాలకు కేటాయించిన ప్రతి లక్ష్యంలో 50 శాతం కూడా అధిగమించలేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ అభివృద్ధి పథకాలకు సంబంధించి రుణాల మంజూరులో సబ్ కమిటీలు ఏర్పాటు చేసుకొని కేటాయించిన లక్ష్యాన్ని సాధించే దిశలో బ్యాంకర్లు ముందుకు రావాలన్నారు. కేటాయించిన లక్ష్యాన్ని నిర్ణీత కాల పరిమితిలో ప్రగతి సాధిస్తే ప్రయోజనం ఉంటుందన్నారు. స్వయం సహాయక సంఘాల రుణాలు మినహా ఇతర ఏ ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్ల నుండి సహకారం లేదన్నారు. ప్రభుత్వం పరిశ్రమల యూనిట్ల స్థాపనకు పెద్ద ఎత్తున సర్వే నిర్వహిస్తుందని మానవతా దృక్పథంతో రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లు రుణాల మంజూరులో తీవ్ర జాప్యం చేస్తూ ఎలాంటి సహకారం ఇవ్వడం లేదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నూతనంగా ప్రవేశపెడుతున్న ఆయిల్ ఫామ్, ఫ్లోరికల్చర్, డ్రాగన్ ఫ్రూట్, నన్నారి సాగు చేసే రైతులకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం కింద సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవడానికి 951 మంది రిజిస్టర్ చేయించుకున్నారని నియోజకవర్గానికి ఒక గ్రామం చొప్పున 5 గ్రామాలు ఎంపిక చేసామని సంబంధిత లబ్ధిదారులకు రుణాలు మంజూరుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. జిల్లాలో 800 మంది చేనేత కార్మికులు ఉన్నారని క్రెడిట్ గ్యారెంటీ పథకం కింద రుణాలు మంజూరు చేసి చేనేత రంగాన్ని ప్రోత్సహించాలన్నారు. మత్స్యకారులకు వల,పుట్టి పరికరాల కొనుగోలుకు అర్హత మేరకు రుణాలు మంజూరు చేయాలన్నారు.అనంతరం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద ప్రీమియం చెల్లించి ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబ సభ్యులకు రెండు లక్ష రూపాయల చొప్పున చెక్కును కలెక్టర్ అందజేశారు.

# రైతుల కోసమే పొలం పిలుస్తోంది






### -డోన్ సహాయ వ్యవసాయ సంచాలకులు, అశోక్ వర్ధన్ రెడ్డి.

బేతంచెర్ల డిసెంబర్ 4

బేతంచెర్ల మండలం ఆర్..కొత్తపల్లె మరియు గూటుపల్లె గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంను బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి డోన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అశోక్ వర్ధన్ రెడ్డి హాజరయ్ మాట్లాడుతూ రైతులకు పంటలపై సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం శనగ ,మినుము, పెసర ,జొన్న వేరుశెనగ పంటల పై వచ్చు పురుగులు, తెగుళ్లపై అవగాహన కల్పించారు. మరియు రబీ లో వేసిన పంటలకు భీమా రైతుల చెల్లించాలి అని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎఈఓలు బెన్నీ రాజు, మహమ్మద్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లు ప్రఖ్యాతి, రాజు నాయక్ ఎంపీఈఓ బాలకృష్ణరైతులు పాల్గొన్నారు.

# ప్రాచీన కళలను ప్రోత్సహించాలి

### -తిరుపతిలో రాష్ట్రస్థాయి కళా ప్రదర్శనకు వేలాదిగా తరలిరండి
### -శ్రీశ్రీశ్రీ విజయ శంకర స్వామి

మహానంది డిసెంబర్ 4




తిరుపతిలో రాష్ట్రస్థాయి కళా ప్రదర్శనకు వేలాదిగా తరలి రావాలని,అంతరించిపోతున్న ప్రాచీన కళలను ప్రోత్సహించాలని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయ శంకర స్వామి తెలిపారు.బుధవారం మహానందిలో జానపద కళా కారుల,భజన బృందాల జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఆయన కళాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ మహానంది పుణ్యక్షేత్రం నందు నిత్యం 365 రోజులు భజనలు జరగాలని,అందుకు దేవస్థానం వారు భజన బృందాలకు ,కళాకారులకు అవకాశం కల్పించాలన్నారు. పెరిగిన విష సంస్కృతి వల్ల కనుమరుగవుతున్న ప్రాచీన కళలు చెక్కభజన,కోలాటం,తాళంభజనలు,కూచిపూడి,భరతనాట్యం,హరికథ బుర్రకథలాంటి కళ రూపాలను ప్రోత్సహించాలన్నారు.కళాకారులను తయారు చేయుటకు నంద్యాల జిల్లాలోని మహానంది క్షేత్రం కళాఅభివృద్ధి కేంద్రంగా మార్చాలని,అందుకు దేవస్థానం పరిపాలన విభాగం వారు,రాష్ట్ర ప్రభుత్వం వారు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అన్నమయ్య కళాక్షేత్రం ద్వారా తిరుపతిలో నిత్యం శివనామ సంకీర్తనలు జరుపుతున్నామన్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామివారి ప్రాచుర్యాన్ని నిత్యం ప్రబోధించిన శ్రీ అన్నమయ్య కళాకారుడి పేరున అన్నమయ్య కళాక్షేత్రాన్ని నిర్మించుటకు డిసెంబర్ 11వ తేదీ బుధవారం గీత జయంతి సందర్భంగా అన్నమయ్య కళాక్షేత్ర పునరంకిత ఉత్సవాల్ని నిర్వహిస్తున్నామని,ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో వేలాదిమంది భజన బృందాల సభ్యులు వివిధ రకాల కళారూపాల సభ్యులుతో శోభాయాత్ర నిర్వహించి తిరుమల తిరుపతి దేవస్థానం వారి పరిపాలన విభాగం అధికారికి,మరియు రాష్ట్ర ప్రభుత్వం నకు, దేవాదాయ శాఖ మంత్రి గారికివినతి పత్రాన్ని సమర్పిస్తామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అడుగంటి పోతున్న కళారూపాలను ప్రోత్సహించాలని అలాగే ప్రాచీన కళలను నేటికీ నేర్పుతూ జీవనోపాధి పొందుతున్న గురువులకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.రాష్ట్రంలోని అన్ని భజన బృందాలకు,తిరుపతిలో భజనలు చేయటానికి అవకాశం వచ్చేలా చర్యలు తీసుకోవాలని,ప్రత్యేకించి మన నంద్యాల జిల్లాలోని మహానంది క్షేత్రాన్ని ప్రాచీన కళల అభివృద్ధి కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.అందువల్ల మన జిల్లాలోని భజన బృందాలు,కళాకారులు వేలాదిగా డిసెంబర్ 11న జరుగు కళా ప్రదర్శనకు తిరుపతికి తరలి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో భజన బృందాల సంఘం నంద్యాల జిల్లా నాయకులు నల్లగట్ల వెంకటేశ్వర్లు,శివరామిరెడ్డి,రంగస్వామి,భజన కృష్ణయ్య,విజయ్ చంద్ర,మద్దిలేటి,పెద్ద సుబ్బరాయుడు,ఏనుగుల కృష్ణయ్య,చాకలి వెంకటేశ్వర్లు,రామ లచ్చమ్మ,కుమారి,సుబ్బరాయుడు,రాజనగరం వెంకటసుబ్బయ్యతో పాటు జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి నితిన్ గట్కారికి నంద్యాల జిల్లా హైవే ల సమస్య వివరిస్తున్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

## కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు వేగవంతం



**-న్యాయశాఖ కార్యదర్శితో మంత్రి ఫరూక్ సమీక్ష**

**అమరావతి ప్రతినిధి. డిసెంబర్ 04 .**

కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయడంలో భాగంగా కార్యాచరణకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ విభాగం( లీగల్, లెజిస్లేటివ్ అఫైర్స్, జస్టిస్ ) కార్యదర్శిగా జి ప్రతిభా దేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు ఫ్యామిలీ కోర్టు, నాలుగవ జిల్లా అదనపు సెషన్స్ జడ్జి గా పనిచేస్తున్న ప్రతిభా దేవిని గత నెల 22వ తేదీన రాష్ట్ర న్యాయ విభాగం కార్యదర్శి గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగింది. రెండేళ్ల పాటు డిప్యూటేషన్ పై ప్రతిభా దేవి న్యాయశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా న్యాయ విభాగం కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనర్ సిహెచ్ శ్రీధర్ లతో మంత్రి ఫరూక్ న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖలకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోడమే కాకుండా, శాసనసభ,శాసనమండలిలో ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని పేర్కొన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు విషయంపై పకడ్బందీగా కార్యాచరణ చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం కర్నూలు ను న్యాయ రాజధాని అంటూ ప్రజలను మభ్యపెట్టడం జరిగిందని అన్నారు. రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతో న్యాయపరమైన సేవలు సీమ జిల్లాల ప్రజలకు అత్యంత చేరువ కానున్నాయని అన్నారు.మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ సిహెచ్ శ్రీధర్ తో రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు పునర్నిర్మానంపై మంత్రి ఫరూక్ చర్చించారు.

## ఘనంగా ఘంటశాల102 జయంతి



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 4**

అమర గాయకుడు కీర్తిశేషులు ఘంటసాల వెంకటేశ్వరరావు 102వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆళ్లగడ్డ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎదురుగా శ్రీ లలిత కళా సమితి వ్యవస్థాపకుడు బిజ్జం వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రిటైర్డ్ జడ్జి కె శివ ప్రసాద్ హాజరై ఘంటశాల వెంకటేశ్వర్రావు కీర్తిని కొనియాడి ఆయన పాటలు పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, బాలేశ్వర్ రెడ్డి, నరసయ్య, పుల్లయ్య, సంజీవరెడ్డి, నారపురెడ్డి, ఆనందు, నాగరాజు, మురార్జీ, పాములేటి, మౌలాలి వివేకానంద శివప్రసాద్, నాగేశ్వరుడు, రామచంద్రుడు, జమాల్ బాషా, సుదర్శనం, సుభాష్ రెడ్డి, శంకరయ్య భాస్కరు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ పాస్ రోడ్లకు సహకరించాలని

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కోరిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 04 . :నంద్యాల జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణం లో కొన్ని గ్రామాలకు వెళ్లేందుకు కేవలం రోడ్డు దాటడానికి 5 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తుందని, హైవేలకు సంబంధించి అండర్‌పాస్‌లు ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం ఢిల్లీలో కేంద్ర జాతీయ రహదారుల మంత్రి నితిన్ గట్కారీని ఎంపీ శబరి ఆయన కార్యాలయంలో కలిసి విన్నవించారు.రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారుల పనులు వేగవంతం చేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకరించగలర ఆమె కోరారు. నంద్యాల జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణం పనుల పురోగతి, భూసేకరణ, రైతుల నష్టపరిహారం సమస్యలు కూడా కేంద్ర జాతీయ రహదారుల మంత్రి నితిన్ గట్కారి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయండి.





**ఈ నెల 6 వ తేదీ నుండి 2025 జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సుల నిర్వహణ.**

**లిఅర్జీదారుని గౌరవించి కుర్చీలో కూర్చోబెట్టి ఆప్యాయంగా పలకరించి అర్జీని స్వీకరించాలి.**

**మనమందరం ప్రభుత్వ ఉద్యోగులం - ప్రజలకు సేవలు అందించాలి.**

**లిజిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

కడప చీఫ్ బ్యూరో డిసెంబరు,4: నంది పత్రిక ఈ నెల 6 వ తేదీ నుండి 2025 జనవరి 8వతేదీవరకునిర్వహించనున్న రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేటులోని పి జి ఆర్ ఎస్ సమావేశ హాలులో రెవెన్యూ సదస్సుల నిర్వహణ, ఏర్పాట్లపై ఆర్వోలు, తాహాశీల్దార్లు, రెవెన్యూ అధికారుల తో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుండి జనవరి,8వ తేదీ వరకు 45 రోజులపాటు జరగనున్న రెవెన్యూ సదస్సులలో అర్జీదారుని గౌరవించి కుర్చీలో కూర్చోబెట్టి ఆప్యాయంగా పలకరించి అర్జీని స్వీకరించాలన్నారు. మనమందరం ప్రభుత్వ ఉద్యోగులం కనుక నిబద్ధతతో ప్రజలకు సేవలను అందించాలన్నారు. రెవిన్యూ సదస్సులలో గ్రామ స్థాయిలో ఉన్న సామాజిక సమస్యలు, వ్యక్తిగత సమస్యలను పూర్తి స్థాయిలో నిబద్దతతో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ రెండు అంశాలపై రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే ఒకరోజు ముందే సదరు గ్రామానికి వీఆర్ఏ, సర్వేయరు ఇంటింటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి సమస్యను తెలుసుకొని రెవెన్యూ రికార్డులను తీసుకొని వెళ్లి చూపించి, నిర్ణీత దరఖాస్తు ఫారంను అందచేసి వారితో సదరు రికార్డులలో ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలు లేవని వారితో ధ్రువీకరించుకొని సమస్య లేదని రాత మూలకంగా నిర్ధారణతో సంతకంచేయించుకోవాలన్నారు. అలాగే రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజేసి వారి సమస్యను అర్జీ రూపంలో ఇచ్చి ఆన్లైన్లో నమోదుచేయించుకోవాలన్నారు. అలాగే గ్రామంలోని ప్రజలకు తాసిల్దారు ద్వారా రెవిన్యూ సదస్సులకు ఆహ్వానం వెళ్లాలని చెప్పారు. రెవెన్యూ సదస్సు నిర్వహించే గ్రామానికి ముందు రోజే వెళ్లి గ్రామానికి సంబంధించిన పి జి ఆర్ ఎస్ అర్జీలను ఎన్ని ఉన్నాయని, ఎన్ని పరిష్కారం అయ్యాయని, ఇంకా ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని తెలుసుకొని ఎప్పుడు పూర్తి చేస్తారని గ్రామ ప్రజలకు తెలియజేయాలన్నారు. గ్రామానికి సంబంధించి సామాజిక సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ముందస్తుగానే తెలుసుకోవాలని అన్నారు. తెలుసుకున్న తర్వాతనే స్పష్టతతో గ్రామ సభకు వెళ్లాలని చెప్పారు. గ్రామస్తులు అడిగిన సమస్యను స్పష్టతతో సమాధానం ఇవ్వాలని అన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అందుకు సంబంధించిన సామాగ్రిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సుకు సంబంధిత అధికారులు కచ్చితంగా హాజరు కావాలని, సభలో వచ్చిన అర్జీలను నమోదు చేసుకోవడానికి పక్కాగా ఏర్పాట్లు చేసుకోవాలని, సంబంధిత సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. రెవెన్యూ కు సంబంధించిన అన్ని రికార్డులు, డాక్యుమెంట్లు, కంప్యూటర్లు తదితరాలను ఉంచుకోవాలని చెప్పారు. ముఖ్యంగా వచ్చిన అర్జీదారున్ని నిలబెట్టకుండా కుర్చీలో గౌరవంగా కూర్చోబెట్టి, ఆప్యాయంగా పలకరించి అర్జీని స్వీకరించి సమస్యను అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులమని ప్రజలకు సేవలు చేయాలని, ప్రతి అర్జీదారునికి గౌరవాన్ని ఇచ్చి అర్జీదారుని అర్జీని పారదర్శకంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అర్జీదారుని అర్జీని పరిష్కరించే బాధ్యత మనదేనని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల సమస్యలను పరిష్కరించే మంచి సువర్ణ అవకాశమని అధికారులు చిత్తశుద్ధితో అర్జీలనుపరిష్కరించాలన్నారు. సమస్యల యొక్క మూలాల వరకు వెళ్లి బాధ్యతతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ సదస్సు జరిగే గ్రామం పై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో అధికారులు ప్రోటోకాల్ పాటించాలని, ప్రజా ప్రతినిధులను, రైతు సంఘాల నాయకులను ఆహ్వానించాలని అన్నారు. రెవెన్యూ సదస్సుల కార్యక్రమం అనంతరం మరుసటి రోజు అర్జీదారుని ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకోవాలని, ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే అడిగి తెలుసుకోవాలని అర్జీదారులతో సెల్ఫీ ఫోటో తీసుకోవాలని అన్నారు.

తొలుత రెవెన్యూ సదస్సులపై కడప, జమ్మలమడుగు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయి శ్రీ లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, ఆర్వోలు, తాహాశీల్దార్లు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లీనగరం గ్రామంలో పశు వైద్యశిబిరం నిర్వహణ

**ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంలో భాగంగా**

**మొక్కలు నాటిన విద్యార్థులు**

**మహానంది డిసెంబర్ 4**





పశువులలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డా.కరుణాకర్, డా.శివానంద్,డా.గౌతమ్ సూచించారు.మహానంది ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.జయలక్ష్మి ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంలో భాగంగా బుధవారం అల్లీనగరం గ్రామంలో ప్రత్యేక పశు వైద్య శిబిరం నిర్వహించారు.వారు మాట్లాడుతూ పశువులకు సరైన సమయంలో సరైన చికిత్సలు చేయించాలన్నారు.అనంతరం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత,మొక్కలు ప్రాముఖ్యతపై ర్యాలీ నిర్వహించారు.అనంతరం గ్రామంలో రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటారు.ప్రాథమిక పాఠశాలకు సున్నం వేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.శ్రీనివాస్ రెడ్డి,డా.ప్రభాకర్, డా.మాధవి,డా.ఫరీదా,డా.ఉమామహేశ్వరి చంద్రశేఖర్,పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘం ఎన్నికలు నిర్వహణపై అవగాహన సదస్సు



**మహానంది డిసెంబర్ 4**

మహానంది మండలంలో సాగునీటి సంఘం ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించి,ప్రశాంతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డీఈ టీజీటీ రవీంద్ర పేర్కొన్నారు.బుధవారం మహానంది లోని కుమ్మరి శాలివాహన సత్రంలో తహసీల్దార్ పి.రమాదేవి అధ్యక్షతన సాగునీటి సంఘం ఎన్నికలు విధివిధానాలు,ఎన్నికల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించి,పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌల,ఎంఈఓ రామసుబ్బయ్య,ఈవోఆర్డి నాగేంద్రుడు,వివిధ శాఖల అధికారులు,గ్రామ సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



కర్నూలు

..నగరంలోని సంతోష్ నగర్ డి.మోసెజ్ నగర్ నందు రహదారి అధ్వాన్నంగా ఉందని, సిసి రోడ్డు నిర్మించాలని అక్కడి స్థానికులు నగరపాలక సంస్థ కార్యాలయ మేనేజర్ ఎన్.చిన్నరాముడును కోరారు. ఈ మేరకు బుధవారం నగరపాలక కార్యాలయంలో స్థానికులు మేనేజర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో రియాజ్, మహబూబ్‌బి, సుశీల, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

# కొట్టు వద్దు........ వడ్డీ ముద్దు





పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నివురు కప్పిన నిప్పుల ఉన్న అసంతృప్తి ఒక్కసారిగా భగ్గుమంది. మాజీ ఉప ముఖ్యమంత్రి, తాడేపల్లిగూడెం మాజీ శాసనసభ్యులు కొట్టు సత్యనారాయణ మంగళవారం ఉదయం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కూటమి వచ్చాక రాష్ట్రంలో అప్పుల భారం పెరిగిపోయిందని, సంపద సృష్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్పలు చెబుతుంటే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాత్రం డబ్బులు లేవంటున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో నిత్యవసరసరలో ఆకాశాన్ని అంటుతున్నాయని ఉచిత ఇసుక పేరుతో ఖజానాకు 750 కోట్ల రూపాయలు ఆదాయానికి గండి కొట్టారని కొట్టు ఆరోపించారు. ఇదిలా ఉండగా అదే రోజు రాత్రి ఒక హోటల్లో వైసిపి అసమ్మతివాదులు సుమారు 183 మంది పైగా సమావేశమై కొట్టు నాయకత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొట్టు హయాంలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు లేదని మధ్యలో వచ్చిన వారిని అందలం ఎక్కించి మొదటినుంచి పార్టీలో ఉన్న నాయకులను కార్యకర్తలను చిన్నచూపు చూశారని వారు వాపోయారు. పార్టీలోనే క్యాడర్ పట్ల అలసత్వం వహించడం, విపరీతమైన రీతిలో అవనీతికి పాల్పడడం పార్టీ ఓటమికి కారణమని వారు ఆరోపించారు. కొట్టు సత్యనారాయణ పాత్రికేయుల సమావేశంలో ఒకరిద్దరు పెద్ద నాయకుల తప్ప చెప్పుకోదగ్గ నాయకులు పాల్గొనక పోవడం చర్చనీయాంసమైంది. అయితే అదే రోజు ఏర్పాటు చేసిన అసమ్మతి సమావేశానికి పెద్ద సంఖ్యలో సర్పంచులు జడ్పిటిసిలు పట్టణ మండల స్థాయి నాయకులు కార్యకర్తలు హాజరు కావడం విశేషం. కే ఎస్ ఎన్ నాయకత్వంపై కంటే వైసీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యనిర్వాహ అధ్యక్షుడు, ఆక్వా ఫెడరేషన్ మాజీ వైస్ చైర్మన్ వడ్డీ రఘునాథ్ రావు నాయకత్వం పట్ల అసెంబ్లీ వర్గం మొగ్గు చూపినట్లు విశ్వసనీయ సమాచారం. కొట్టు హయాంలో వైసిపి పట్టణ అధ్యక్షుడిగా, అన్నవరం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితుడిగా పనిచేసిన గుండుమోగుల నాగు సైతం అసమ్మతి సమావేశానికి హాజరు కావడం కొస మెరుపు.

# పకడ్బందీగా ఎమ్మెల్సీ పోలింగ్






పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ఏలూరు, చీఫ్ బ్యూరో డిసెంబర్ 4 నంది పత్రిక ఉమ్మడి తూర్పు,

పశ్చిమగోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణలో నిబంధలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలింగ్ అధికారులను కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు

బుధవారం స్థానిక కోటదిబ్బలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో నిబంధనలను మేరకు వుండవలసిన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ పోలింగ్ కేంద్రంలో 896 మంది హక్కు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోని,బుధవారం రాత్రి పోలింగ్ కేంద్రం వద్దే ఉండాలన్నారు. బ్యా లేట్ బాక్స్ లకు ఏజెంట్ల సమక్షంలో సీల్ వేసి పోలింగ్ నిర్వహణకు సిద్ధంకావాలన్నారు .గురువారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. పోలింగ్ ప్రక్రియను మైక్రో అబ్జర్వర్లు క్షుణ్ణంగా పరిశీలించి అన్ని అంశాలను నివేదిక రూపంలోసమర్పించాలన్నారు .పోలింగ్ కేంద్రం బయట పోలింగ్ ఏరియా తెలిపే వివరాలు ,పోటీ చేయు అభ్యర్థుల జాబితా, పోలింగ్ కేంద్రం వద్ద చేయవలసినవి, చేయకూడని వివరాలతో కూడిన పోస్టర్లను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణలో తెలిపిన విధంగా పోలింగ్ ప్రక్రియను పగడ్బందీగా నిర్వహించాలన్నారు .ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా విధులను నిర్వహించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డీవో అచ్యుతా అంబారి ష్ ,ఏలూరు తాహసిల్దార్ వి.శేషగిరి తదితరులు ఉన్నారు.జిల్లా వ్యాప్తంగా 20 పోలిగ్ కేంద్రాలుకుక్కునూరు మండలంలో జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ బిల్డింగ్, వేలేరుపాడులో ప్రభుత్వ జూనియర్ కళాశాల , జీలుగుమిల్లిలో జిల్లా పరిషత్ హైస్కూల్, బుట్టాయగూడెంలో హైస్కూల్, పోలవరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల , కొయ్యలగూడెంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, జంగారెడ్డిగూడెంలో జెడ్పీ బాలికల హైస్కూల్, టి.నరసాపురంలో ఎంపీపీ స్కూల్, కామవరపుకోటలో జెడ్పీ హైస్కూల్, ద్వారకాతిరుమలలో ఎంపీ అప్పర్ ప్రైమరీ స్కూల్, చింతలపూడి




ప్రభుత్వ హైస్కూల్, లింగపాలెంలో జిల్లా పరిషత్ హైస్కూల్, ఉంగుటూరులో జిల్లా పరిషత్ హైస్కూల్, భీమడోలులో ఎంపీపీ స్కూల్, పెదవేగిలో జిల్లా పరిషత్ హైస్కూల్, పెదపాడులో జిల్లా పరిషత్ హైస్కూల్, ఏలూరు అర్బన్ లో కోతదిబ్బలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఏలూరు రూరల్ లో శ్రీమాగంటి అంజనేయ సత్యవతి జిల్లా పరిషత్ హైస్కూల్

(చాటపర్రు), దెందులూరులో గారపాటి హైమావతి జిల్లా పరిషత్ హైస్కూల్, నిడమర్రులో ఎజీకే జిల్లా పరిషత్ హైస్కూల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ సంబంధించి పోలింగ్ కేంద్రాల వారి ఓటర్ల వివరాలుకుక్కునూరు మండలం 6 , వేలేరుపాడు మండలం 11, జీలుగుమిల్లి మండలం70 ,బుట్టాయిగూడెం మండలం 339 ,పోలవరం మండలం103 ,కొయ్యలగూడెంమండలం113,జంగారెడ్డిగూడెం 273, టీ నర్సాపురం 35 ,కామవరపుకోట 55, ద్వారక తిరుమల 69 , చింతలపూడి మండలం 232, లింగపాలెం 48 ,ఉంగుటూరు 69, భీమడోలు 91 ,పెదవేగి 65, పెదపాడు 72, ఏలూరు అర్బన్ 896 ,ఏలూరు రూరల్ 16, దెందులూరు 77 ,నిడమర్రు 27, మొత్తం 2667. పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

## ఆసుపత్రి సిబ్బంది పని వేళలో

# సిబ్బంది అందుబాటులో ఉండాలి





కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పరిపాలన విభాగంలో సడన్ సర్ప్రైజ్ విజిట్.
ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,
పత్రిక....

..కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పరిపాలన విభాగంలో ఉన్న మినిస్ట్రీయల్ స్టాఫ్ పనితీరుపై సడన్ సర్ప్రైజ్ విజిట్ చేసినట్లు తెలిపారు.

ఆసుపత్రి లోని పరిపాలన విభాగంలో మినిస్ట్రీయల్ స్టాఫ్ విధులు నిర్వహిస్తున్న సీట్ల దగ్గర పోయి వారి యొక్క వివరాల గురించి ఏవో మరియు అకౌంటెంట్ ద్వారా ఆరా తీశారు అనంతరం వారు ఏ సమయంలో వస్తున్నారు, ఎఫ్ ఆర్ ఎస్ మరియు అటెండెన్స్ రిజిస్టర్ మరియు రికార్డులను పరిశీలించి ఫిర్యాదు దారుల ఫిర్యాదులపై సరైన రీతిలో క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశించారు.

కోర్టు కేసులు, మరియు ఇతర కేసులు ఏవైనా ఉంటే నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సమయపాలన పాటించని వారిపై చర్యలు తీసుకుంటానని అన్నారు.

ఆసుపత్రి సిబ్బంది సమయపాలనలో ఉండేటట్లు చూసుకోవాలని %ూూ% (అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్) కి ఆదేశించారు.



ఆసుపత్రి సిబ్బంది పని వేళలో సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు.

ఆసుపత్రి సిబ్బంది విధి నిర్వహణలో ఎవరైనా బయటికి వెళ్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మినిస్ట్రీయల్ స్టాప్ సిబ్బంది విధులను మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు.

ఈ కార్యక్రమానికి ఆసుపత్రి %ూూ%, శ్రీనివాసులు, అకౌంటెంట్, .లతీఫ్ బేగ్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు.

### ఈనెల 6 వ తేదీ నుండి వచ్చే జనవరి

# 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సుల నిర్వహణ





## రెవెన్యూ సదస్సుల్లో ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

బ్యూరో…జిల్లాలో ఈనెల 6వతేదీ నుండి వచ్చే జనవరి 8వ తేదీ వరకూ రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందని, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..

బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రెవెన్యూ సదస్సుల నిర్వహణపై ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, మండల స్పెషల్ ఆఫీసర్ లు,రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో భూసమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని పేర్కొన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. జిల్లాలోని 672 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశామన్నారు.. గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్ ను రూపొందించామని, ఆయా గ్రామాల్లో ప్రజలకు తెలిసేలా ఈ వివరాలను ప్రజలకు ముందుగానే తెలియచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

రెవెన్యూ సదస్సుల నిర్వహణకు జాయింట్ కలెక్టర్ కో ఆర్డినేటర్ గా ఉంటారన్నారు..తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వో, మండల సర్వేయర్, ఎండోమెంట్,వక్ఫ్ బోర్డు, రిజిస్ట్రేషన్,అటవీ శాఖలఅధికారులతో టీములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. వీరు గ్రామాలకు వెళ్లి సంబంధిత గ్రామానికి వెళ్లి ప్రజల నుండి అర్జీలను తీసుకుంటారన్నారు..అవసరమైన వాటికి ఫీల్డ్ లో వెరిఫై చేసి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు…మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్, నియోజక వర్గానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమిస్తున్నామన్నారు…

రెవెన్యూ సదస్సులు పెద్ద గ్రామాలైతే ఒకరోజు, చిన్న గ్రామాలైతే సగం రోజు నిర్వహించాలన్నారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే సమయంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వెరిఫై చేసుకునేందుకు వీలుగా ఆర్ ఓ ఆర్, 1 బి, అడంగల్, వెబ్ ల్యాండ్ 1 బి, తదితర పాత రికార్డులను తీసుకొని వెళ్లాలన్నారు. ప్రతి గ్రామ సభలో 5 కౌంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు..సర్వీస్ లకు సంబంధించిన అప్లికేషన్ లను ఈ కౌంటర్లలో మీ సేవ ద్వారా ఉచితంగా నమోదు చేయాలన్నారు, సర్వే,మ్యూటేషన్స్ తదితర సేవలకు సంబంధించిన ఖాళీ అప్లికేషన్ లు సిద్ధంగా ఉంచుకుని అవసరమైన వారికి ఇవ్వాలన్నారు.. సదస్సుల్లో ప్రతి గ్రామానికి సంబంధించిన మ్యాప్ ను పెద్ద సైజులో పాటించాలన్నారు.. అందులో పట్టా భూమి, ప్రభుత్వ భూమి, అటవీ భూమి, వక్ఫ్ బోర్డ్ భూముల వివరాలను వివిధ రంగులలో రూపొందించి, గ్రామస్థులకు వివరించాలన్నారు . కొత్త %=ా=% చదివి వినిపించాలన్నారు. ముందుగా రీ సర్వే జరగని గ్రామాల్లో సదస్సులను నిర్వహించాలన్నారు..రెవెన్యూ సదస్సుల్లో ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం ఇవ్వాలన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఇది మంచి అవకాశమని కలెక్టర్ తెలిపారు.. మండల స్పెషల్ ఆఫీసర్లు మొక్కుబడిగా కాకుండా, సబ్జెక్టు ను అర్థం చేసుకుని ఫోకస్డ్ గా వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు.ఆర్డీవో లు రేపు డివిజన్ స్థాయిలో అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు రెవెన్యూ సదస్సుల్లో పాల్గొనేలా ప్రజలకు తెలియచేయాలని సూచించారు.. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్వో, వెంకట నారాయణమ్మ, మంత్రాలయం టిడిపి ఇన్చార్జి రాఘవేంద్ర, టిడిపి జనరల్ సెక్రటరీ ప్రసాద్, బీజేపీ పార్టీ ప్రతినిధి సాయి ప్రదీప్, రైతు సంఘం నాయకులు రామకృష్ణ , రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభను వెలికి తీసేందుకు పాలిటెక్ ఫెస్ట్ దోహదం: కలెక్టర్ నాగరాణి

పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:

విద్యార్థులు దాగివున్న ప్రతిభను సృజనాత్మకతను వెలికి తీసేందుకు పాలిటెక్ ఫెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన రీజనల్ పాలిటెక్ ఫెస్ట్ 2024 కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ ప్రయోగాల ప్రదర్శనను ఆమె తిలకించారు. వాటి పనితీరు వివరాలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఏడాది పాలిటెక్ ఫెస్ట్ నిర్వహించి ఉత్తమ ప్రాజెక్టును గుర్తించి బహుమతులను అందజేయడంతో పాటు జిల్లా స్థాయిలో 15 ఉత్తమ ప్రాజెక్టులను రాష్ట్రస్థాయికి ప్రతిపాదిస్తామని చెప్పారు. వివిధ రంగాలలో సాంకేతిక సంబంధించి చాలా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని డిమాండ్ తగ్గట్టుగా ఖాళీలను భర్తీ చేయలేకపోతున్నామన్నారు. విషయాన్ని విద్యార్థులు దృష్టిలో పెట్టుకుని నిర్ణీత సమయంలో కోర్సులు పూర్తిచేయాలని కోరారు. రెండు రోజులపాటు నిర్వహించే పాలిటెక్ ఫెస్ట్ లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు సంబంధించి 11 పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి ఫణేంద్రప్రసాద్, సివిల్ ఇంజనీర్ హెచ్ ఓ డి జీవీఎల్ సత్యనారాయణ, మెకాని కల్ హెచ్ ఓ డి శివప్రసాద్, ఏవో రంగారావు, ఆర్డీవో ఖ తీభ్ కౌసర్ భానో, తాసిల్దార్ సునీల్ కుమార్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల, బాలబాలికల భద్రత, రక్షణకు సమన్వయంతో పని చేయాలి...

-జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ .

-లైంగిక నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించాలనే కరపత్రాలను ఆవిష్కరణ చేసిన... జిల్లా ఎస్పీ.

- బాల్య వివాహాలు, బాలల బిక్షాటనను పూర్తిగా నిర్మూలించాలి.

-గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి బాలికలకు అవగాహన కల్పించాలి.

-బాల్య దశను ఉన్నతంగా తీర్చిదిద్దాలి.

-మహిళలు, చిన్న పిల్లల పట్ల జరుగుతున్న దాడులను అరికట్టాలి.








కర్నూలు నంది పత్రిక.:మహిళల భద్రత, రక్షణకు మరియు బాల్య దశ ను ఉన్నతంగా తీర్చిదిద్దే విధంగా అన్ని శాఖలు కలిసి సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ అన్నారు. ఈ సంధర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో కర్నూలులోని చైల్డ్ వేల్ఫేర్ కమిటి, డిస్ట్రిక్ చైల్ట్ ప్రోటెక్షన్ యూనిట్, ఐసిడిఎస్, విద్యా శాఖ, లేబర్ డిపార్ట్మెంట్, అంగన్ వాడీ టీచర్స్, అంగన్ వాడీ వర్కర్స్, కస్తూర్భగాంధీ విద్యాలయ శాఖల సిబ్బందితో జిల్లా ఎస్పీ గారు సమావేశం నిర్వహించారు.

పలు సూచనలు, సలహాలు చేశారు.

అనంతరం లైంగిక నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించాలనే కరపత్రాలను జిల్లా ఎస్పీ ఆవిష్కరణ చేశారు.ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ మాట్లాడుతూ…ఇటీవల ఒక చైల్డ్ లేబర్ ను రెస్క్యూ చేసిన ఐసిడిఎస్ మరియు ఇతర శాఖల వారిని అభినందిస్తున్నామన్నారు. చిన్నపిల్లలు బిక్షాటన చేయడం ఎక్కడ కూడా కనపడకూడదన్నారు. మహిళలు, చిన్నారుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.కొందరూ తెలిసి తెలియక యుక్తవయస్సులో ఉన్న యువతి, యువకులు తల్లిదండ్రులకు చెప్పకుండా ఇంట్లో నుండి వెళ్ళి పోతున్నారన్నారు. తల్లిదండ్రులు అటువంటి పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలన్నారు. మిస్సింగ్ , పోక్సో కేసులు నమోదు అవుతున్నాయన్నాయి. అటువంటివి చేయకూడదని బాల, బాలికలకు కౌన్సిలింగ్ చేయాలన్నారు. అటువంటి విషయాల గురించి సమాచారం అందించాలన్నారు. సమాజాన్ని కాపాడాలన్నారు. చదువుకున్న వారు కూడా కొందరు కుటుంబ కారణాలతో తల్లి, తండ్రులు , క్షణికావేశాలతో హత్యలు, ఆత్మహత్యలకు పాల్పడి పిల్లలను అనాథలు చేస్తున్నారన్నారు.పిల్లల గురించి ఆలోచించాలన్నారు. పాఠశాలలో బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి తెలియజేయాలన్నారు. లైంగిక నేరాల బారిన పడకుండా వారిని రక్షించాలన్నారు. జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లల పై అఘాయిత్యాలు, బాల్యవివాహాలు, వరకట్నవేధింపులు, లైంగిక వేధింపులను నివారించడానికి పట్టణాలు, మండలాలు, గ్రామాలలో అవగాహాన సదస్సులు చేపట్టాలన్నారు.స్వచ్ఛంధ సంస్థలు, ప్రభుత్వశాఖలు, గ్రామస్థాయి అధికారులు కూడా సహాకరించాలన్నారు.

మహిళలపై జరుగుతున్న నేరాల నివారణే లక్ష్యంగా అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. బాలబాలికల రక్షణ, సహాయం కొరకు చైల్డ్ లైన్ 1098 కు గాని, హైల్ప్ లైన్ 181 కు గాని, పోలీసు డయల్ 100 గాని సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వేల్ఫేర్ కమిటి చైర్ పర్సన్ ఎస్. జుబేధ బేగం, %ణజూ% శ్యామూల్ పాల్, బాలల సంరక్షణ అధికారి శారద, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ డిపార్ట్ మెంట్ అధికారి నీలకంఠేశ్వర్, సిఐలు ప్రసాద్, శివశంకర్, విజయలక్ష్మీ , ఎన్జీఓ లు, ఉన్నారు.